Reg. No. 1118. దినపత్రిక అణా.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO — Editor : S. SAMBHU PRASAD

Vol. 29. Andhra Patrika Madras, Friday, 26-3-43 No. 313

కేవలం ప్రాంతీయ కూళ్ళ సమవాదం

శ్వేతపత్రంపై మాంచెస్టరు గార్డియన్ వ్యాఖ్య

లండను, మార్చి 25:—

భారతదేశంలో పల్లెల విషయమై కాంగ్రెసుపై ఆరోపణలు గావించు నిండియా ప్రభుత్వం గావించిన శ్వేతపత్రము గూర్చి బ్రిటిషు పత్రికలు వ్రాసిన వ్యాఖ్యలు ఈ దిగువ ప్రకటింపబడినవి:—

మాంచెస్టరు గార్డియను

మాంచెస్టరు గార్డియను పత్రిక యిట్లు వ్రాసెను:—

ఇండియా గవర్నమెంటువారు పోలీసు ప్రాసిక్యూషను పక్షమున వాదించినట్లుగా నేరారోపణలు శ్వేతపత్రములో చేసిరి. కాని దేశంలో కోట్లకొలది ప్రజలు యీ తిరుగుబాటును సమర్థించుచున్నారు. వేలకొలది ఆందోళన కర్తలు జైలులో నున్నారు. కాబట్టి ప్రజా సామాన్యముయొక్క కోరికలను నిర్బంధచర్యలవల్ల అణచివేయజాలము. ఎప్పటికైనా రాజీ బేరాలు సంప్రతింపులు జరిపి, వ్యవహారపరిష్కారం చేసే సమాధానపరచ తప్పదు.

డెయిలీ హెరాల్డు పత్రిక

ఈ పత్రిక ఇట్లు వ్రాసెను:—

గాంధీజీ చాలా పెద్దపొరబాటుచేశాడు. కాని కాంగ్రెసువారి చర్యలకు ప్రతిగా గవర్నమెంటు ఏమిచేశారు? క్రిప్సు రాయబారాలు విఫలమైన పిమ్మట తిరిగి గవర్నమెంటు చేసిన ప్రయత్నమేమిటి? బ్రిటిషువారేమీ చేయలేదు. భారతదేశం యీ యుద్ధంలో ఎక్కువగా తోడ్పడేనిమిత్తం ప్రభుత్వమువారు సమాధాన మార్గమునకు రావలెనని యితర భారతరాజకీయ నాయకులు కోరుచున్నారు. ఇప్పుడు వైస్రాయి కొందరు నాయకులను కలిసికొని మాట్లాడుటకు అంగీకరించెననే వార్త వచ్చింది. ఇది శుభవార్త. ఈయుద్ధసమయంలో యుద్ధానంతరం జరుగవలసిన భవిష్యత్కార్యక్రమమును గూర్చి ఆలోచించవలసియున్నది. ప్రపంచ శాంతిని నాగరికతను రక్షించుటకు భారతదేశముకూడా తోడ్పడునట్లుగా చేయవలెను.

లండను పైత్రిక

లండను పైత్రికపత్రిక యిట్లు వ్రాసెను:—

భారతదేశములోని అల్లరులనుగూర్చి ఇండియా ప్రభుత్వమువారు ప్రకటించిన శ్వేతపత్రములోని విషయములను పరిశీలించి చూడగా, ఇండియా గవర్నమెంటువారు అమలుపరచిన నిర్బంధచర్యలను, విధిలేక అమలుపరచవలసినవారైరి. ఈ శ్వేతపత్రములో నిజపరిస్థితులను ప్రత్యక్షంగా జరిగిన విషయములను యథాతథంగా ప్రభుత్వమువారు వివరించిరి. అందువల యీ శ్వేతపత్రమును నిర్మల మనస్సుతో చదివినవారికి ప్రభుత్వ చర్యలు సవ్యముగా నున్నవని మనస్సుకు నచ్చగలదు. భారతదేశ భవిష్యదభ్యుదయమునకు గాంధీజీ నిర్ణయించిన కార్యక్రమము ఎంతమాత్రము ఆచరణయోగ్యము కాదు. ఆయన నిర్ణయించిన దోక కార్యక్రమము కానేకాదు. భారతదేశాన్ని భవిష్యదభివృద్ధికి తీసికొనిపెట్టవలెనని గాంధీజీ అన్నాడు.

గూడూలు భావములో దానిభావ మేమి టంటే, అరాజక స్థితిలోనికి భారతదేశాన్ని దింపవలెను. శత్రువు భారతదేశ సరిహద్దులలో ఉన్న యీ సమయంలో గాంధీజీ ఈ మాట అన్నాడు. కనుక అట్టి పద్ధతిని ఇవలంబించినే కలిగే ఫలితములు గాంధీజీ గ్రహింపలేదనుటకు వీలులేదు. అట్టి ఫలితములు కలుగవలెననే గాంధీజీ కోరెనని చెప్పవలసి యున్నది.

శ్వేతపత్రంలో వివరింపబడిన విషయములను చదివిచూస్తే ఇండియా గవర్నమెంటువారు గాంధీజీని, ఆయన సహచరులను గత్యంతరంలేక విధిగా అరెస్టుచేయవలసి వచ్చెనని బోధపడగలదు.

భారతదేశరక్షణమునకే అహింసాయుతకలిగోటట్లుగా నుండెను. గాంధిమహాత్ముని పద్ధతి అనుసరిస్తే అన్ని రాజ్యాలను అనుసరించే రాజ్యంగా భారతదేశాన్ని తయారుచేయడమే అనునని పండిత నెహ్రూగారే చెప్పియుండికి. ఈ మాటవైస్రాయి గాని, ఇండియాకార్యదర్శిగాని అన్నట్లువంటి మాటకాదు.

కాంగ్రెసువారు అపభ్రంశ మార్గమును అనుసరించుటంవల్ల భారతదేశ ముయొక్క శాసనబద్ధమైన సక్రమాభ్యుదయమునకు విఘాతం మేర్పడినది. ఇదే మాలాంతోచనీయము ఇందుకు గాంధిజీ బాధ్యుడైనాడు గాంధీజీ కున్న ఆయన మిత్రులు నూ ఏకరూపాధిని చేరవలెనని కోరియుండి రో అందుకు తగిన వ్యవహారపద్ధతిని సర్ స్టాఫర్డు క్రిప్సుగారు భారతీయులకు సూచించియుండిరి.

ఆ పద్ధతికి కొంత అభివృద్ధికరమైన మార్పుగాని, మరొకపద్ధతిని గాని కాంగ్రెసువారు సూచించియుండినట్లయితే చాలా బాగుండేది. కాని అటువంటి ఉపాయాంతరము సూచించియుండలేదు. "ఇండియా విడిచి వెళ్లండి" అనేది ఒక కార్యపద్ధతి కానేకాదు. కనుక ఇదివరలో భారతదేశానికి సూచింపబడిన వ్యవహారపద్ధతులంటి పద్ధతినే అనుసరించి తిరిగి కాంగ్రెసునాయకులతో సరొకమారు రాయబారములు జరుగవలెను. ఈ శ్వేతపత్రములో వివరింపబడిన దారుణ చర్యల చరిత్ర సంగ్రహము ముందు జరుగవలసిన వ్యవహారకాండకు మంచి గుణపాఠములను బోధించుచున్నది.

లండన, మార్చి 25:—

విలియం పాట్రికు స్పెన్సుగారిని ఇండియా ఫెడరలు కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జార్జి చక్రవర్తిగారు నియమించారు. స్పెన్సు గారీవాళ్ళ జకింగుహాము రాజనగరులో చక్రవర్తిని సందర్శించారు. చక్రవర్తి స్పెన్సుగారికి సర్ బిరుదంయిచ్చారు గనుక యిటుమైని వీరినందరు సర్ విలియంపాట్రికు స్పెన్సుగారు అని పిలుస్తారు.

కావలెను

సర్కార్లు, కర్నూలు, కడప జిల్లాలలో జీతము అలవెన్సులపైన పనిచేయుటకు డిస్ట్రిక్టు అర్హనైజర్లు కావలెను.

ఆర్థికపటుత్వానికి, తక్కువ ప్రీమియం రేట్లకు, పోటీయైన నిర్వహణానికి పేరుగాంచిన యీ కంపెనీతరఫు పనిచేయుట అతి సులభము.

స్థానికమైన పరుకుబడి, భీమా వ్యాపారములో అనుభవము గలవారి వద్దనుండి దరఖాస్తులు కావలెను.

మా ప్రతినిధులు లేనిచోట్ల ఏజన్సీకై, పంపుకొను దరఖాస్తులుకూడా విచారించబడును.

వివరములకు:—

బ్రాంచి సెక్రెటరీ,
ఎంపైర్ ఆఫ్ ఇండియా
లైఫ్ అస్యూరెన్సు కంపెనీ,
లిమిటెడ్,
19, రామస్వామివీధి, త్యాగరాయనగర్,
మద్రాసు.

భారత అసెంబ్లీ

రాజకీయ ఖైదీల అగచాట్లు

నాగరికత సిద్ధాంతాలననుసరించి ప్రభుత్వ విధానం మారవలెను

శ్రీ కృష్ణమాచారిగారి తీర్మానం — హోంమెంబరు ప్రత్యుత్తరం

ఢిల్లీ, మార్చి 25:—

ఢిల్లీ అసెంబ్లీ సభలో నేడు టి. టి. కృష్ణమాచారిగారు యీ క్రింది తీర్మానమును ప్రతిపాదించిరి

రాజకీయఖైదీలకున్ను డిటెన్యూలకున్ను జైయిలులో ఉండే సౌకర్యములు విషయములో గవర్నమెంటువారు అవలంబించిన పద్ధతిని సవరించవలెను. వారికి జైయిలులో ఉండే యిక్కట్టులను గూర్చియు, అసౌకర్యములను గూర్చియు ప్రభుత్వమున కెరింగించుట కొరకై జైయిళ్ళలో ఉన్నటువంటి రాజకీయ ఖైదీలను సంప్రదించి మాట్లాడుటకు ఢిల్లీ శాసన సభ్యులకు అనుమతి నొసంగవలెను.

సవరణలు

ఈతీర్మానమునకు 4 సవరణకు తీర్మానములు ప్రతిపాదింపబడెను.

(1) జోషీగారు యీ క్రింది సవరణ ప్రతిపాదించిరి: — జైయిళ్లలోని రాజకీయ ఖైదీలకు యెక్కువ జీవిత సౌకర్యములను కూడా చేయవలెను. బాహ్యప్రపంచంతో వారికి సంబంధాన్ని కాశములనుకల్పించవలెను. వారి కుటుంబములకు జీవనాధారములను కల్పించవలెను. వారి విషయమై నిష్పాక్షిక విచారణ జరిపించవలెను.

(2) నీలకంఠదాసుగారు యీ క్రింది సవరణ తీర్మానమును ప్రతిపాదించిరి:— యుద్ధప్రయత్నములో తోడ్పడుటకు అంగీకరించెడివారిని విడుదలచేయుటకు వీలుగా గవర్నమెంటు పద్ధతిని మార్పుచేయవలెను.

(3) నియోగిగారు యీక్రింది రీతి గా రెండు సవరణలను ప్రతిపాదించిరి:— రాజకీయఖైదీలు హాసము 1 కి రెండు సార్లు తమ బంధువులనుగాని మిత్రులను గాని సందర్శించుటకున్ను ఉత్తరప్రత్యుత్తరములను మాసానికి 2 సార్లు జరుపుటకున్ను అవకాశ మివ్వవలెను.

(4) రాజకీయఖైదీలకు జైయిలులో జీవితసౌకర్యములను ఇప్పటికంటె ఎక్కువగా కలుగజేయవలెను.

కృష్ణమాచారిగారు

శ్రీ కృష్ణమాచారిగారు తీర్మానాన్ని ఉపపాదిస్తు ఇట్లు చెప్పిరి:—

ఖైదీల సౌకర్యావకాశములు వ్యవహారవిషయము కేంద్రప్రభుత్వానికి సంబంధించినదై యున్నది.

ప్రజలకు చాలా గౌరవపాత్రులైనవారు ఏరీతంగా జైయిలులో చూడబడుచున్నారో తెలియుటలేదు. కాని యీ అసెంబ్లీ సభ్యులకు తెలియవచ్చుచున్నవార్తలు మాత్రం చాలా దారుణంగా ఉన్నాయి ఈ అసెంబ్లీ సభ్యులు కొందరు నిర్బంధితులైయున్నారు. వారికి కలుగుచున్న ఇక్కట్టులు చూస్తే ఇండియాప్రభుత్వ వ్యవహారపద్ధతి యావత్తు మార్పు కావలసియున్నదని తోచుచున్నది. సత్యమూర్తిగారి దేహారోగ్యం పూర్తిగా చెడిపోయింది. ఆయన మొదట పేయారు జైయిలుకు గొంపోబడిరి. అటు పిమ్మట ముఖ్యపరగణాల ఖైదీలకు బదిలీగా అచటనుండి మార్చబడిరి. అచటకునచ్చిన మధ్యపరగణాలఖైదీలలో ఒక్కరుతప్ప అందరూ వ్యాధిగ్రస్తులైరి. పండిత నెహ్రూగారి కుమార్తెయొక్క ఆరోగ్యస్థితి నిగూర్చి నెహ్రూగారికి తెలియుటకు ఉత్తరప్రత్యుత్తరాల సౌకర్యమును సవ్యంగా కలుగజేయక ఆటంకములను కల్పించుచున్నారు.

ఉత్తర హిందూస్థానములో కొన్ని జైయిళ్లలో స్త్రీలు ఏకాంతప్రవాసములో (చీకటి కొట్టులో) ఒంటిరిగా నిర్బంధింపబడుచున్నారనియు, కొందరు 2 మాసాల వరకు పోలీసు లాకప్‌లో ఉంచబడిరనియు తెలియుచున్నది. రాజకీయ ఖైదీలుగా నున్నవారియొక్క కుటుంబములకు అవసరమైన సందర్భములలో జీవనాధారముగా ద్రవ్యసహాయములను కూడా ప్రభుత్వమువారు చేయవలెను.

ప్రభుత్వ సభ్యుని ప్రత్యుత్తరము

హోంమెంబరు సర్ రెజినాల్డు మాక్సువెల్లుగారు ప్రభుత్వధోరణిని వివరించుచు చర్చాంశములోనికి ఇట్లుపన్యసించిరి:—

కాంగ్రెసు ఉద్యమసందర్భములో 1-2-43 లేదీ నాటికి జైయిళ్లలో రాజకీయఖైదీలు గానున్నవారిసంఖ్య 8,120- ఇంతటి విస్తారమైన ఉద్యమ సందర్భములో యీ రాజకీయ ఖైదీలసంఖ్య స్వల్పమని మీరెగ్రహింపగలరు. అరెస్టులు పెచ్చుకుణ లేకుండా చేయబడలేదు. ఆరీతిగా చేసిన యెడల యీఖైదీలసంఖ్య యింకా హెచ్చుగా ఉండేది.

రాష్ట్రీయ ప్రభుత్వములకు సంబంధించిన అంశం

జోషిగారు డిమోలీలోని డిటెన్యూల క్యాంపునుచూచివచ్చి కొన్ని సిఫార్సులను చేసిరి. వారి ఆహారవసతులు, వారికి ఇచటనుండి పంపబడే ద్రవ్యసహాయము, వారికి యిచ్చబడే అలవెన్సులు, వారి ఉత్తరాల తనిఖీయున్నగు విషయాలనుగూర్చి సిఫార్సు చేసిరి. ఆసిఫార్సులను మేము రాష్ట్రీయ ప్రభుత్వాలకు తెలియజేసితిమి. ఇండియాగవర్నమెంటువారి సలహాలను రాష్ట్రీయ ప్రభుత్వాలు అంగీకరించినవి. ఈ వ్యవహారబాధ్యతలను యావత్తు కేంద్రప్రభుత్వమే వహించుటగాని రాష్ట్రీయప్రభుత్వములకు యీ వ్యవహారములతో సంబంధం లేకుండా చేయుటగాని సాధ్యంకాదు. కొన్నిరాష్ట్రాలలో మంత్రివర్గములు ఇంకా అమలులో ఉన్నాయి. శాసనసభలకు బాధ్యతవహించిన ఆ మంత్రివర్గములు గల రాష్ట్రీయులలో ఈ వ్యవహారవిషయములు చర్చింపదగినవైయున్నది.

సర్దారు శాంతసింగుగారు:— రాష్ట్రీయ శాసనసభలలో మంత్రులను యీవిషయాలలో ప్రశ్నిస్తే వారు జవాబు చెప్పకపోతే ఏంచెయ్యాలి?

సర్ రెజినాల్డుగారు:— ఆమంత్రులను ప్రతిష్ఠించినది ఆశాసనసభ్యులే.

సభలో ఒకరు: — శాసన సభలు లేని రాష్ట్రీయంతి యేమిటి?

హోంమెంబరు:—శాసనసభలు లేకపోవుట నాతప్పు కాదు వాటిని మర్దుబు చేసిన వారే నేడు సెక్యూరిటీ ఖైదీలుగా బంధింపబడియున్నారు. (సభలో నవ్వు)

నవాబ్జాదాలియాకతాలీగారు:-అందుకు భగవంతునకు వందనములు. (మరింత నవ్వు సభలో)

సర్ రెజినాల్డు గారు:—కేంద్ర ప్రభుత్వం స్వయంగా పూనుకొని ఉత్తరువులను భాళీచేయవలసిన రాష్ట్రము లేవియనగా చీఫ్‌కమీషనర్ల అధికారంకిందఉన్న రాష్ట్రములుమాత్రమే. అట్టి రాష్ట్రాలలో జోషీగారు సూచించిన మార్పులు సౌకర్యములు అమలుపర్చబడెను. జైయిలు పరిపాలనలో అవకాశ మున్నంతవరకు యీకొత్త సౌకర్యములు కలుగజేయబడుచున్నది.

నిర్బంధించడంలో ఉద్దేశం

సెక్యూరిటీ ఖైదీల విషయములో చేయబడిన మార్పులు కేవలం జాగ్రత్తకోసం చేయబడిన కట్టుదిట్టములైయున్నవి అట్టివారిని ఉద్యమంలో చేరకుండా నిర్బంధించడమేగాని వారిని దండించుటకొరకై నిర్బంధించుట లేదు. ఈ ఉద్యమంలో నిర్బంధింపబడిన వారు సాధారణ నేరములకు శిక్షితులైనవారికంటెను ఎక్కువ ప్రమాదకారులైనవారే దేశం యీయుద్ధసమయంలో చాలా ప్రమాదావస్థలో ఉంది. అందువల్ల యిట్టియుద్ధమునకు సంబంధించిన వారిని ప్రత్యేకపు జైయిళ్లలోనుంచి పారికి బయటివారితో సంబంధం లేకుండా చేయడమైనది. వారి సంసారవిషయములకు సంబంధించిన ఉత్తరాలుమాత్రం రానిస్తున్నాము. కనుక యుద్ధం అయిపోయేవరకు యీ నిబంధనలను సడలించుటకు వీలులేదు కాంగ్రెసు ఉద్యమము ఇంకాచావలేదు. అంతర్గతంగా సాగుతూనే ఉంది. కొన్నిరాష్ట్రాలలో యీ రాజకీయ నిర్బంధితుల విషయములో నిబంధనలను సడలించిన కొలదీ ఖైదీలు జైయిళ్ళలోనుంచి తప్పించుకొని పారిపోవుట ఎక్కువగుచున్నది.

ఖైదీలకుటుంబాలకు సహాయం

సెక్యూరిటీ ఖైదీలుగానున్నవారి కుటుంబములు నిరాధారస్థితిలో ఉన్నట్లుగా మహజరు లేవియు రాలేదు. ప్రభుత్వాన్ని కూలద్రోయవలెననే సంకల్పంతో పనిచేసినవారి

(2 వ పేజీ చూడుడు)

సి.ఆర్-ఆనేసంభాషణలు

రాజప్రతినిధికి సప్రూ లేఖ

వార్ధా, మార్చి 25:—

సి. రాజగోపాలాచారిగారు మదరాసు నుంచి ట్రెయినులో ఢిల్లీకి వెళుతున్నారు. ఈట్రెయినులో యీవాళ వార్ధా రైలుస్టేషను కురాగానే ప్లాటుఫారంమీద నిన్నగావున్న యం. ఎస్. అనీగారు, సి. ఆర్. గారితో రైలు కదిలేవరకు మాట్లాడుతూనే వున్నారు. సి. ఆర్. గారు ఢిల్లీలో ఒక వారం రోజులపాటు వుంటారని తెలిసింది.

మీరు తక్షణం ఢిల్లీరావాలి అని సి. ఆర్. గారి వద్దనుంచి లక్నోలో వున్న రాజాహేశ్వర దయాళుగారికి యీవాళ అర్జంటు టెలిగ్రాం వచ్చింది. దయాళుగారు యీవాళ సాయంకాలం లక్నోనుంచి ఢిల్లీకి బయలుదేరారు.

రాజప్రతినిధికి సప్రూ లేఖ

అలహాబాదు, మార్చి 25:—

సప్రూగారు వైస్రాయి కిట్లు తెలియజేసిరి:— "మీ కార్యదర్శిదగ్గర నుండి వచ్చిన ఉత్తరమును జయకర్, రాజగోపాలాచారి గార్ల కందజేశితిని. బొంబాయిలో నాయకుల సమావేశము చేసిన తీర్మానమునకనుసరించి మీతో ఏ మేమి మాట్లాడదలచితిమో సవిస్తరంగా మీరు కోరిన రీతిగా మెమొరాండమును సుందరంగా తయారుచేసి మీకు పంపవలసినదిగా రాజగోపాలాచారిగారిని జయకరుగారిని కోరితిని.

జబ్బుగా ఉన్నందువల్ల మీ దగ్గరకు ముఖాముఖి సంభాషించుటకు రాగల ప్రతినిధి వర్గములో నేనొకడనుగా ఉండజాలను. స్వస్థతగా నున్నచో రాగలుగుదును.

జయకరు ఆచారిగార్లు మీకు తెలియజేయు అభిప్రాయమే మా అందరి అభిప్రాయము."

ఇండియాపై పార్లమెంటులో చర్చ

లండను, మార్చి 22:—

కామన్సుసభ మరుసటి సమావేశమునాడు భారతదేశ వ్యవహారము అను గూర్చి చర్చ జరుగునని బ్రిటిషు ప్రధాని చర్చిలుగారు నేడు పార్లమెంటులో ప్రకటించిరి.

శ్రీమతి సరోజినీదేవి

నిన్న జ్వరం తగిలింది

పూనా, మార్చి 25:—

నిన్నరాత్రి రెండోజాములో శ్రీమతి సరోజినీగారి జ్వరం మళ్లీ 104 డిగ్రీలకు హెచ్చింది. ఈవాళపొద్దున్న జ్వరం కొంత తగ్గిందిగాని అది పూర్తిగా దిగజారిపోలేదు. పూనా సివిలు సర్జనును యీవాళ పర్ణకుటికి తీసుకొనివచ్చారు. డాక్టరు కోయాజీ డాక్టరు మెహతాగార్లున్ను సివిలుసర్జనున్ను కలిసి ఆలోచించారు. వారిపుడు చికిత్సా పద్ధతిని మార్చారు. ఈవాళ సాయంకాలానికి జ్వరం పూర్తిగా దిగజారిపోయింది. ఇది మలేరియా జ్వరంలో కష్టతరమైన జ్వరమే అని యీవాళ ముగ్గురు డాక్టరులున్ను కలసి నిర్ధారణగా చెప్పారు.

వార్తాపత్రికల రేషనింగు యిష్టాగోష్ఠి సభ

ఢిల్లీ, మార్చి 25:—

వార్తాపత్రికల రేషనింగు పద్ధతిని సరించి యిష్టాగోష్ఠిగా సంభాషించడానికి యిండియాప్రభుత్వం వాణిజ్యశాఖవారు రేపు ఢిల్లీలో ఒక సభను జరుపుతారు. దేవదాసు గాంధి, అమృతలాలు సేతు, రామనాథ గోయింకా, వాకరు (స్టేట్సుమను మేనేజరు) సెంట్రలు ఎం. ఎల్. ఏ. మాలానా జాఫరాలీఖానుగారు మొదలైన వారి కిది వరకే యీ శాఖవారు ఆహ్వానాలను పంపారని తెలిసింది. (యు. ప్రె.)

వేటుకాన్సిలు:

ఆరోపణలు అతిశయోక్తులు

కాంగ్రెసుపై ప్రభుత్వం దాడి - శ్రీ కుంజ్రు ఖండన

ఢిల్లీ, మార్చి 25: —

అసెంబ్లీలో ఆమోదించబడిన ఆర్థిక చట్టము నేడు స్టేటుకాన్సిలులో చర్చకు వచ్చినపుడు పండిత హృదయనాథ కుంజ్రుగారు తీవ్రంగా విమర్శిస్తూ ప్రభుత్వంవారు భారతీయులకు సర్వాధికారం యిచ్చుటకు ఒత్తిడి కలుగచేయుటకై శాసనసభలలోను బయటనుగూడ తీవ్రమగు జాతీయ ప్రతికూలత ప్రకటింపవలెనని చెప్పిరి. బ్రిటిషు ప్రధానియు యితర అధికారులను ఎన్నో కబురులు చెప్పుదురు కాని యీపుడు కాని తరువాతగాని స్వరాజ్యపాలనము స్థాపించెదమని చెప్పనే చెప్పరు, వాగ్దానమైన చేయరనిరి. ఇంకను కుంజ్రుగారిట్లు చెప్పిరి:—

"బ్రిటను కష్టకాలమున వచ్చిన పుడు లాభంపొందాలని భారతీయులు చూస్తున్నారని నిందిస్తారు. కాని నిజమేమంటే యుద్ధపరిస్థితులింకక భారతదేశానే ఇంగ్లాండు యీ దేశంపై తన అధికారాన్ని దిట్టపరచుకొనుటకు ప్రయత్నించుచు, అధికారం పీడ నొల్లకున్నారనుట నిజము.

"కాంగ్రెసు బాధ్యత" అను కరపత్రము ప్రకటించి మహాత్మ గాంధిగారిమీద నేరాలుమోపి వారు జపానుకి అనుకూలురని రుజువుచేయ ప్రభుత్వంవారు ప్రయత్నించిరి. కాని ఆ యత్నం నిష్ఫలమయింది. ఈ ప్రకటనయందు ప్రజలకు తెలియని క్రొత్త విషయా లేమీలేవు. చెప్పదగ్గదేమయినా వుంటే అది రహస్యాలని దాచియుంచినపుడు యీ ప్రకటనగావించి ఏమి ప్రయోజనం అమెరికా ప్రజలు దీనిని నమ్మలేదని మాలానా జఫరుల్లాఖాన్ లాహోరులో తెలిపిన విషయాలను బట్టి తెలియగలదు. అమెరికను లందరు అట్లాంటికు ఛార్టరు ఇండియాకు వర్తింపకోరుచున్నట్లు వారు తెలిపిరి. ఇక గాంధిగారు జపానుకి అనుకూలురనుట పిచ్చిమాటయని జనరలు స్మట్సుగారే తెలిపియుండిరి. కావున ప్రభుత్వంవారి యీ ప్రకటన నిష్ప్రయోజనమయినది.

సైనికలోపములు

సైనిక విషయాలు గూర్చి మాట్లాడుచు పండిత కుంజ్రుగారిట్లుచెప్పిరి:—

"అరభాగానపై దాడి సంతృప్తికరంగా లేదు. భారతీయ వైమానికదళంలో మొదటి నుండి చివరవరకు అందరు భారతీయులే యున్నప్పటికి, యీదళం చాల చిన్నదిగనున్నది. సైనికముఖ్య కేంద్రస్థానము నందు ఉన్నతోద్యోగులు యూరోపియనులేగాని భారతీయులు వాలకపక్కన. తిరగవారు కారని ప్రభుత్వంవారంటారు. దానికి కారణం దేశములో రాజకీయ పక్షపాతము."

కరెన్సీ విధానం

బ్రిటిషువారి కరెన్సీ విధానం పైర్లింగు బుణాలనుగూర్చి విమర్శిస్తూ, యింకా మిగిలియున్న మూడుపైర్లను ప్రభుత్వమువారు వశపరచుకొని, పోర్టు ట్రస్టులు, ఇంప్రువుమెంటు ట్రస్టులు, యితర ప్రజోపయుక్తమగు సంస్థలు యూరోపియను పెట్టుబడికిందనున్నవన్నీ ప్రభుత్వం వారు తీసుకొని, చక్కబడ్డ పరిశ్రమలను దేశీయుల పరమొనర్చవలెనని కుంజ్రుగారు సూచించిరి.

పరిశ్రమల అభివృద్ధి

భారతదేశమునందన్నిరకముల పరిశ్రమలను వృద్ధిపరచాలని కోరుచుయిచటనున్న యూరోపియనులు ఈదేశంవ్యవసాయమునందెంతశ్రద్ధ జూపుచున్నారో పరిశ్రమలందుగూడ అంతశ్రద్ధ చూపవలెననియు, ఎల్లకాలం ఈ దేశం ముడిపదార్థములను పండించు దేశంగను, ఇంగ్లాండు యితర సామ్రాజ్య దేశాలు వస్తు పరిశ్రమలుగల దేశాలుగాను యుండరాదనియు, యుద్ధం ప్రారంభమయినప్పటి నుండి ఇండియాలో పరిశ్రమాభివృద్ధి ఎంత వరకు జరిగిందో ప్రభుత్వంవారు తెలుపవలెననియు కోరిరి.

ప్రభుత్వంవారే ప్రోత్సాహంచేసి యూరోపియను వ్యాపారసంస్థలను స్థాపించి భారతీయుల పంటలను భారతీయ వర్తకులద్వారా కాక యూరోపియను వర్తకులద్వారా విదేశాలకు పంపించేస్తున్నారను అనుమానం బాగాకలదనియు, యిట్లా నేస్తున్నపుడు డిపార్టుమెంటు ఎత్తివేస్తే మంచిదనియు కుంజ్రుగారు చెప్పిరి.

రా. బ. నారాయణ మెహతాగారు ప్రభుత్వంవారు జాతీయ యుద్ధరంగమును స్థాపించి కాంగ్రెసునకు ప్రతికూలంగా ప్రచారం చేయుటను నిరసించిరి.

దిఖెన్సు ఖర్చు

దలాలుగారు, దేశరక్షణవ్యయం చాలా యెక్కువగనుందని విమర్శించిరి. 125 కోట్లకు మించరాదని పరిమితి యేర్పరచవలెననియు, దేశరక్షణ వ్యయంలో సంస్థానాలకుగూడ భాగంవుండాలనియు కోరిరి. వ్యవసాయదారులపైన గూడ యుద్ధం పన్ను కొద్దిగ విధించాలి. వారుగూడ యుద్ధంవలన

(2-వ పేజీ చూడుడు)

మేనెలలో విడుదల



రామాయణ చిత్రములు
సీతారామ జననం
(శ్రీ శాయిబాబా మహాత్మ్యం.....

Distributors for :
(Garuda Garva Bhangam)
MESSRS. POORNA PICTURES,
BEZWADA.

Distributors for :
(Seetha Rama Jananam)
Messrs. Deccan Film Distributors,
HYDERABAD (DECCAN).

ఇల్లు - అద్దెకు

నెం. 158 తోటకారవీధి, శ్రీవెంకటాపురం (చెంగల్పట్టు జిల్లా) నెలకు రు 25 లు బాడుగ వచ్చుచున్న మేడయిల్లు, వెల సుమారు రు. 6000 లు.

Apply:-Owner, No. 122, Karuppa Gowndon Street, Coimbatore, Or 2/8, Saravana Perumal Mudali Street, Purasawalkam, Madras.

ప్రకటన

నాత్తాలూరు మెట్టకొమ్ముల నల్ల

నేడు వాలుగురలని ఇప్పుడు అయిదుసేలల పూడికట్టి సంచి పిడిలిగిన వెంటనే బయట మొదటి ఖరత కోసగల ఘనమారు రెచ్చుపడ్డగ్రామం ఉన్నగల్లు గ్రామంలో పర్వతపు వెంకట్రాయుడ్యారి పొలంలో కట్టనయింగా 1-3-43 తేదీన కర్చోయుడు నిటి ఆకర్ష విడిపిహాయ వెలవాడ తాలూకా పనుల లంకలో నాను తెలిపిన ఇరువది కూపాయిలు బహుమతి ఇవ్వబడును.

జాస్తి బసవయ్య,
24-3-43.

ఇండియన్ బ్యాంకు, లిమిటెడ్.

ప్రకటన

మెంగళూరులో ది 31-3-43 వ తేదీన యీ బ్యాంకు యొక్క బ్రాంచి స్థాపింపబడును.

ఎన్. గోపాలఅయ్యర్,
సెక్రెటరీ.

వేలం నోటీసు

బెజవాడ డి॥ ము॥ కోర్టు
O. S 130/41.

టూరింగ్ సినిమా మిషనరీసామానులు

ద్వారా పార్టనరుషిప్పు ఆస్తిఅయిన "శ్రీ సత్యనారాయణ టూరింగ్ టాకీస్" తాలూకు మిషనరీ సామానులను యీ పత్రికలో ది 22-2-43 తేదీన వేలం నిమిత్తం ప్రకటన చేసియున్నాము. బెజవాడ, జగ్గయ్యపేట అనునవి వేలం అయినవి. కొన్ని కారణములచేత తరంగల్ ఆస్తిని వేలం వేయుండలేదు. తరంగల్ ఆస్తిని ది 9-4-43 తేదీన పగలు 2 గంటలనుండి వేలం మొదలుపెట్టబడును. ది 22-2-43 తేదీ ప్రకటనప్రకారం వరంగల్ ఆస్తి వేలం వేయబడును. కావలసిన వారు పాట పాడుకొనవచ్చును. మరణులు అచ్చుప్రకటనల ద్వారా వేలంకాలములో ప్రచురింపబడును.

బెజవాడ, } భీమన రామగోపాలం,
23-3-43. } బి. ఏ., బి. ఎల్., రిసీవరు.

ఉచితము

నెలకు రు 775 లు గడించుకొనండి

మీరు పెట్టు రు 775 లు సంపాదించుకోవాలంటే మా రియల్ ఫ్రెంచిగోల్డు ఏజన్సీని తీసుకొనండి. 6 తులాల ఫ్రెంచి గోల్డు, ఒక జత ఫాన్సీ గాజులు, ఒక జత ఫ్రెంచి పిన్నీసులు, త్రి తరకం కుంకుమరాలు రెండు, కాంపిల్సు పంపబడును. ఈ చిత్రం: ఆధరజాలు త్రి క్యాటలాగు, ఏజన్సీ సరకులు, ఉచితం. (2-85)

ALLIED TRADERS
P. B. 261, Lahore.

సుప్రసిద్ధులగు
శ్రీ మంగిపూడి వేంకటశర్మగారి

పంచాంగం

అన్ని చలిజ్వరములకు, 1 పెట్టెతోటే, ఆపగల క్వినైన్ కలిగిన గ్యారంటీ మందు. 32 మాత్రలు రు 1/2 శాంపిలు ప్యాకెట్టు అ. 2.

రాధిక

కళ్లె, పాడిదగ్గులను 1 పెట్టెతోటే పోగొట్టుమందు. 32 మాత్రలు రు 0-14-0 శాంపిలు ప్యాకెట్టు అ. 1. అన్ని పాఫులలో దొరుకును.

కమలా వర్క్సు
బెజవాడ

శగలకు రామబాణం

పారాతిసిందిసి

ఎరుపు, నీలము, పసిమి మొదలగు అంటు శగరోగములకు, స్త్రీల కుసుమవ్యాధులకు, మూత్రవ్యాధులకు నిజాయితీగా.
సీసా 1-8 రు. 1-8-0. అనుపానమునకు చందిని ఉచితం సీసా అ. 8/- వి. పి. అ. 7/.
డి. కే. ఏ అండు కంపెనీ,
ఆయుర్వేదమందుల పెరిదేపి, నెల్లూరుజిల్లా.

గంటలపంచాంగం

చిత్రభాను సం॥ ఫాల్గున బ॥ షష్ఠి
1943 సం॥ మార్చి 27 శనివారం
శ॥ మం॥ రా 10-42 అనూ ఉ 8-10 జ్యే తె 7-1 వర్జ్యం ప 1-30 మొ 3-2 ప.
బ॥ సప్తమి మార్చి 28 ఆదివారం
ఆ॥ స రా 8-33 మూ తె 5-29 వర్జ్యం రా 4-2 మొ 5-32 ప.

ఆంధ్రపత్రిక

చిత్రభాను సం॥ ఫాల్గున బ॥ పంచమి
శుక్రవారము

రాజకీయ నిర్బంధితుల స్థితి

కారాగారములయందు రాజకీయ ఖైదీలసౌకర్యముల విషయము సమాచారము కఠినముగ నుండదలచితిమని, భారతప్రభుత్వ దేశీయాంగ సభ్యుడిదివరకు పలుసారులు వెల్లడించియుండెను. అందుచే, నిన్నటి దినమున శ్రీ కృష్ణమాచారిగారు భారతశాసనసభలో తాము ప్రతిపాదించిన తీర్మానమువలన నెక్కువ ఫలిత ముండు నని భావించి యుండరు. కనుక, సర్ రెజినాల్డు మాక్సువెల్లుగారి ప్రసంగధోరణి శాసనసభ్య లెవ్వరికిని ఆశ్చర్యము కలిగింపదు. కాని దేశీయాంగ సభ్యుడు సుదీర్ఘ మగు తన ప్రసంగమునం దెచ్చటను కూడ, ప్రభుత్వమువా రనుసరించు చున్న కఠిన మగు పద్ధతుల ఆవశ్యకతను ఋజువుజేయ గల్లె నని తలంపము.

కృష్ణమాచారిగా రీతీర్మానమున రాజకీయ నిర్బంధితులకు మానవమాత్రుల కవసర మగు నీసౌకర్యముల గోరిరే గాని, వారిని విడుదల చేయవలె నని గోరలేదు. ఈ రాజకీయ నిర్బంధితులు అసంఖ్యాకులగు భారతప్రజానీకముచే గౌరవాభిమానములచే పరిగణింపబడు నాయకప్రముఖులు. అందుచే వారి ఆరోగ్యరక్షణ విషయమున ప్రజలెంతయు ఆతురులై యుండుట సహజము. "నాయకులను ప్రజలతో సంబంధము లేకుండ జేయుట" మాత్రమే ప్రభుత్వమువారి యుద్దేశమని మాక్సువెల్లుగా రనిరి. కనుక, ఈ నిర్బంధావాసము వలన వారి ఆరోగ్యమునకు భంగము గలుగకుండ చూచుటకు అధికారులకైనను ఆక్షేపణ యుండరాదు. చెన్నరాష్ట్రమునుండి, మధ్యరాష్ట్రములయందలి కారాగారములకు మార్చబడిన ముప్పదిమంది నాయకులలో ఒకరు దప్ప మిగిలినవారందరు ఆరోగ్యముచెడి వ్యాధిపీడితులై యున్నా రని కృష్ణమాచారిగారు వెల్లడించిరి. ప్రభుత్వ సభ్యు డావిషయమును కాదనలేదు; ఒకరాష్ట్రమువారి నింకొక రాష్ట్రమున దీర్ఘకాలము నిర్బంధావాసములం దుంచబడినపుడు, అచటి నీరును, శీతోష్ణస్థితులును సరిపడకపోవుటచే నీ విధముగ నారోగ్యమును గోల్పోవుటయుం దసహజమగు నదెద్దియును లేదు. ఇట్టి పరిస్థితులయందు నిర్బంధితులను వెంటనే స్వరాష్ట్రములకు మార్చుట ప్రభుత్వమువారి కర్తవ్యము గాదా! ఎచటనైనను వారుండునది కారాగారములయందే గనుక ఈ మార్పువలన వెలువలి ప్రజలతో వారికి సంబంధముండునను భయమునకు గూడ అవకాశ ముండదు. అటులగాక, వారి నింకను పరరాష్ట్రములయందే యుంచినయెడల, వారి ఆరోగ్యము పూర్తిగ శిథిలమగుచో గలుగు ఫలితములకు అధికారులు బాధ్యత వహింపవలసి యుండును.

సాధారణ కారాగార నిబంధనల ప్రకార మొసగబడు సౌకర్యములను గూడ కొన్నిటి నీ రాజకీయ నిర్బంధితుల కొసగుట లేదని సర్ రెజినాల్డుగారు వెల్లడించిరి. బంధువులతో "ఇంటర్వ్యూ"లు గూడ వీనిలోనికే వచ్చును. బంధువులు వచ్చి నిర్బంధితులతో సంభాషించునపుడు జెయిలు అధికారులు గూడ అచటనుందురు. కనుక వారచట రాజకీయములను గాని నిషేధము లగు ఇతర విషయములనుగాని సంభాషించెద రని భయపడ నక్కరలేదు. అట్టిచో, సాధారణ ఖైదీల కుండు నీహక్కునుగూడ, రాజకీయ నిర్బంధితులకు నిరాకరించుట కెట్టిఅవసరమును గనుపింపదు.

ఇదిగాక, కారాగారములకు జని నిర్బంధితుల స్థితిగతులను పరిశీలించి అధికారులకు దెలుపుటకు భారత శాసనసభ్యులకు అధికార మొసగవలెనను సూచననుగూడ ప్రభుత్వ సభ్యు డంగీకరింపకపోవుట శోచనీయము. రాష్ట్రములలో శాసనసభలున్నపుడు, సభ్యులు కారాగారముల పరీక్షించుచు, లోటుపాటులను పై అధికారులదృష్టికి దెచ్చుచుండిరి. ఇట్టి పరిశీలనయున్నచో, కారాగారాధికారులు గూడ జాగరూకతతో వ్యవహరించుచుందురు చాల రాష్ట్రములలో నిపుడు శాసనసభలు లేవు. అందుచే, కారాగారములం దేమి జరిగినను గూడ నిష్పాక్షికులగు వ్యక్తుల ద్వారా దెలుసుకొనుటకు పై అధికారుల కవకాశములు తగ్గిపోయినవి. అట్టిచో, భారత శాసనసభ్యుల కిట్టి యధికారము నొసగినయెడల, కారాగారముల పరిపాలన చక్కబడుటయెగాక, ప్రజలకు గూడ విశ్వాస మేర్పడును. ప్రభుత్వమువారిపుడు ప్రజా విశ్వాసమును సంపాదించుట చాల అవసరము. అందుచే, ప్రభుత్వసభ్యుడు నిన్న "సనేబురా" యనినను, త్వరలోనే తమ ధోరణిని మార్చుకొని, రాజకీయ నిర్బంధితుల యెడల నమలు జరుపబడుచున్న కఠిన నియమముల సడలించు కొనెదరని నమ్మెదము. ఈ రాజకీయ నాయకులు ఇపుడు ఖైదీలుగ నుండవచ్చును. రేపటిదినమున వీరికే పరిపాలనాధికారము నప్పగింపవలసి యుండునను విషయమును భారత ప్రభుత్వము మరువరాదు.

కాగితం

ఖరాబ

భారతదేశంలో జరిగిన అల్లరుల బాధ్యత యావత్తూ కాంగ్రెసుకూ, గాంధిగారికీ అంటగట్టుతూ బ్రిటిషు ప్రభుత్వంవారు 50,000 ల మాటలు గల పత్రమొకటి 'వైటు పేపరు' ద్వారా నిన్న లండనులో ప్రకటించారు. 'అల్లరులకు కాంగ్రెసు పూచీ' అనే శీర్షికతో భారత ప్రభుత్వంవారి మధ్యనే 86 పుటల ఉద్గ్రంథాన్నొకదాన్ని ప్రచురించారు! నిన్న లండనులో వెలువడ్డ ఈ యాభైవేల మాటల 'తెల్ల కాగితాన'కీ, భారత ప్రభుత్వంవారి అధ్వర్యాన లోగడ ప్రకటించబడిన యనభై ఆరు పుటల మహా గ్రంథానికి అర్థ తేడాలేదు. ఇండియా ప్రభుత్వంవారిదివరలో ప్రకటించిన పుస్తకం ఎంతటి అసత్యకల్పనో, ఎంతటి అసంబద్ధ ప్రలాపమో, ఎంతటి అనుదాత్తవిషయ సంపుటీకరణమో, ఎంతటి నిరాధారమో ఇదివరకే సహేతుకంగా, కార్యకారణాలతో వ్యాఖ్యానించి వున్నాము. నిన్న లండనులో వెలువడ్డ ఈ 'తెల్ల కాగితం'కూడా నాడు ఢిల్లీనుంచి అవతరించిన గ్రంథానికి ఇంచుమించు నకలే కాబట్టి, ఇదివరకు మేము చేసిన విమర్శ అక్షరాలా ఈ 'తెల్ల కాగితాని'కి అన్వయిస్తుంది.

భారత ప్రభుత్వంవారు ప్రకటించిన 86 పుటల గ్రంథం నల్ల ప్రపంచమేమీతల్లకిందులుకాలేదు. పగలు రాత్రిగానూ, రాత్రి పగలుగానూ మారలేదు. కడకు భారత ప్రభుత్వంవారి కష్టమొక్కటే మిగిలింది గాని ప్రజాభిప్రాయంలో వీసమంతైనా మార్పు కలగలేదు. చీట్ల పేకముక్కలతో కట్టినయిల్లు నేలకూలినట్టు, చేసిన ప్రయత్నం యావత్తూ నిష్ఫలమైన పిమ్మట కూడా బ్రిటిషు ప్రభుత్వంవారి పథం ప్రకటించడం కరుపుదనాల్లో కాగితం దండగ తప్ప మరొకటి కాదు. భారత ప్రజాశయాలకు మొదటినుంచీ ప్రతికూలమైన బ్రిటిషు 'డైహార్డు' పత్రికలు కాకి గోలను మరోసారి రెచ్చగొట్టడం తప్పితే ఈ తెల్ల కాగితంవల్ల బ్రిటిషు ప్రభుత్వం సాధించిన ఘనకార్య మేదీలేదు.

భారత ప్రభుత్వంవారి ఆరోపణలలో జయప్రకాశ నారాయణ్‌గారి పేర ప్రకటించబడిన కరపత్రం ఏవిధంగా నమ్మదగిందికాదో వెనక నిరూపించాము. ఇప్పుడు వెలువడ్డ తెల్ల కాగితంలో 'లిన్‌లిత్‌గో ప్రభువునూ, వేవెల్ నర్వసేనానినీ అరెస్టు చేయవలసి దంటూ!' కరపత్రమొకటి కొత్తగా బయటపెట్టబడింది. ఈ కరపత్రాన్ని కర్త లెవరో ప్రభుత్వంవారు రుజువు చెయ్యలేదు. కాంగ్రెసుపైన నిందవేయటానికై సాహసికులైన ప్రభుత్వాశ్రితు లెవరో ఈబినామీ కరపత్రాన్ని సృష్టించలేదంటానికి ఆధార మేమిటి? నామ్ నిశానీ లేని ఈ పత్రాన్ని ఆధారంజేసుకొని ఒకానొక లండను పత్రిక 'గాంధి, లిన్‌లిత్‌గో అరెస్టును కోరి' నట్టు ప్రకటించడం బ్రిటిషు పత్రిక చిత్తస్వాస్థ్యాన్నే శంకించవలసి రాదా?

కాంగ్రెసువారూ, గాంధిగారూ ఈ అల్లరులకు బాధ్యులని బ్రిటిషు ప్రభుత్వం అంతటి దృఢ విశ్వాసం కలిగివున్నట్టయితే నిష్పాక్షికమైన న్యాయస్థానాలలో కాంగ్రెసు వారిని బహిరంగంగా ఎందుకు విచారణ చెయ్యరాదు? గాంధిగారు రాజప్రతినిధికి సెప్టెంబరు 23 వ తేదీ వ్రాసినలేఖను రాజప్రతినిధి ముందుగా ఎందుకు బయటపెట్టలేదు? ఈప్రశ్నలకు సమాధానం రానంతవరకూ ప్రభుత్వంవా రెన్న 'తెల్లకాగితాల'ను ప్రకటించినా ప్రపంచం మోసపోదు. పేరుకు 'తెల్ల కాగితం' కావచ్చుగాని అనృతదోషంవల్ల బ్రిటిషుప్రభుత్వం ప్రకటించిన పత్రం కాళరాత్రివంటి నల్ల కాగితమేనని చెప్పక తప్పదు.

సర్ విజయాగారు

బరంపురం, మార్చి 26:—

ఆంధ్రమహాసభాధ్యక్షులు సర్ విజయాగారు కాశీనుంచి కలకత్తా మెయిలులో యీవాళ బరంపురం వచ్చారు. బరంపురంలో వున్న ఆంధ్ర ప్రముఖులందరును గంజాం జిల్లాలోని ఆంధ్రమండలి ప్రతినిధులున్నూ రైలుస్టేషన్ వద్ద సర్ విజయాగారికి గొప్ప స్వాగతంయిచ్చారు. ఈ మండలివారు యీవాళ సర్ విజయాగారికి కనక విజ్ఞప్తి పత్రమును సమర్పిస్తారు. వైశ్యరాజు కాశీ విశ్వనాథ రాజుగారు (ఎం. ఎల్. ఏ.) యీవాళ సాయంకాలం సర్ విజయాగారి గౌరవార్థం విందుచేస్తారు. ఉత్కళంలో వున్న ఆంధ్రులకు సంబంధించిన విషయాలను గురించి సర్ విజయగారు యిక్కడినాయకులనడిగి తెలుసుకుంటారు. పూరీ మదరాసు పాసెంజరు ట్రెయినులో వీరీవాళనే యిక్కడినుంచి బయలుదేరి రాజమండ్రి వెళతారు. (స్వ. వి)

చిటగాంగువై విమానదాడి

న్యూఢిల్లీ, మార్చి 25:—

నిన్నటిదినం, సూర్యోదయం వేళ, శత్రు విమానాలు కొన్ని చిటగాంగు ప్రాంతంమీద బాంబులు వేసెను. కాని నష్టమేమీ కలుగలేదు.

మారెత్ పంక్తికి ఇవతల యుద్ధము

మిత్రసేనలకనుకూలపరిస్థితి ఏర్పడునని ఆశ

లండను, మార్చి 25:—

మారెత్ కోటలపంక్తినుండి మొదట వెనుకకు త్రోయబడినను తిరిగి అచ్చటికి వచ్చి స్థిరపడిన జర్మనులంతటితో నిలువక ఆక్రమణముగా ముందుకువచ్చి అష్టమ బ్రిటిషుసైన్యము మొదట ఉన్నస్థలములకును మారెత్ దుర్గశ్రేణికిని మధ్యనున్న ప్రదేశములో ఒకచోటపోరాటము సాగించుచున్నట్లు మిత్రమండలి కేంద్రస్థానమునుండి తంతి వచ్చింది. కాని దుర్గశ్రేణిలో ఒకచోటును ఇంకను బ్రిటిషువారు వదలకుండ స్వాధీనమునందుంచుకొన్నట్లు ఆజ్ఞియర్న రేడియో ప్రకటించెను. ఇచ్చట శత్రువు అపరిమిత నష్టమునకు లోనగుచున్నను సరకుకొనక తన సైనికదళములను ఒకదాని వెంబడి ఒకదానిని యుద్ధమునకు పంపుచున్నాడు.

నిన్న ఇరువైపులవారిని ఫిరంగులతో చాలాసేపు పోరాటము కొనసాగెను.

జపానుకు ఈశాన్యమున

జపానుండి ఈశాన్యంగా బయలుదేరిన మరొక అమెరికనుసేన కూడ కోస్తాను చేరుకొన జూచుచున్నది. ఇట్లు జరిగినచో మారెత్ ప్రాంతమున గల జర్మనుసేన ఉత్తర ట్యూనీసియా లోనికి పారిపోవుటకు దారి లేకుండ పోవును.

ఫ్రెంచిసేన

దక్షిణ ట్యూనీసియాలో పాటెక్ జెడు పరస్సువద్ద ఫ్రెంచిసేన శత్రువు నెదుర్కొనెను. ఫ్రెంచివిమానములు స్పాక్సు విమానాశ్రయముపైన బాంబులు వేసినవి.

ఉత్తరట్యూనీసియా

ఉత్తర ట్యూనీసియాలో ప్రథమబ్రిటిష్ సైన్యము ఫిరంగుల మరఫిరంగుల మరుగున ముందుకునెట్టుకొనివచ్చి జెబెల్ అబియాదుకు 3 మైళ్ల వాయవ్యమున గల జెబెల్ దహ్రానా తిరిగి స్వాధీనపరచుకొనినది. రెండురోజుల క్రింద వారు పట్టుకొన్న నెఫ్సా జెబెల్ దహ్రానాకు ఒక మైలుదూరము. ఇది రెండవ బ్రిటిషు అధీనమునకు వచ్చుటవల్ల జెబెల్ అబాయిదులో వారికిగల ముఖ్య స్థావరమునకు ప్రస్తుతము అపాయము తప్పినదని చెప్పవచ్చును. శత్రుసైనికు లెవ్వరునను తప్పించుకొని పోగలుగలేదు. బ్రిటిషువారి సైనికసమష్టము అత్యల్పము. కొండవద్ద కందకములలో దాగికొనియున్న జర్మనులను వెడలగొట్టి కొండను ఆక్రమించిరి. ఈ కొండ మీద నుండియే జెబెల్ అబాయిదుపైకి జర్మనుఫిరంగులు గుండ్లు ప్రేల్చుచుండెను.

అమెరికా మంత్రిప్రకటన

వాషింగ్టను, మార్చి 25:—

అమెరికా సంయుక్తరాష్ట్ర యుద్ధశాఖామాత్యులసస్టిమ్సనుగారు ట్యూనీసియా యుద్ధమునసరించి చేసినప్రకటన ఇట్లున్నది-

"ట్యూనీసియాలో మిత్రమండలి సేనలపై చేయి కాగలనని ఆశపడుటకు వీలున్నది. మారెత్ ప్రాంతమున ఇన్నాళ్లు పోరాటము సాగినప్పటికి కోటలవద్ద బ్రిటిషు సేనను ఎదుర్కొనుటలో రామెలు ఉద్ధతి ఇంకను తగ్గలేదు. కాని ఇచ్చట పనిచేయుచున్నన్ని మిత్రమండలి విమానములు ఇంతవరకు ఉత్తరాఫ్రికాలో ఎచ్చటను ఎన్నడును పొడచూపలేదు. మిత్రమండలివారు తాము కోల్పోవు విమానములకన్న నాలుగింతల శత్రువిమానములను కూల్చుచున్నారు. రామెలుగారి సైనికులకన్న బ్రిటిషు అమెరికను సైనికులు ఎక్కువబల సామర్థ్యములను వెల్లడించిరి.

సైట్ కౌన్సిల్

(1 వ పేజి తరువాయి)

లాభాలు పొందుచున్నారని రి. వాటాదారులలాభాలకు పరిమితి ఏర్పరచరాదనిరి.

నీలకంఠదానుగారు నిరుకు విమానాశ్రయాలు నిర్మించుటకు రూ 25 కోట్లు ఖర్చుపెట్టుట బాగులేదనిరి.

డిప్లాట్రోగారు

వివిధపార్టీలకు ఏకీభావం కుదరనపుడు జాతీయప్రభుత్వం కోరుట చెరితనమనియు, ఏ పార్టీకి చెందని సభలు నిష్ప్రయోజనమనియు, ఇండియాలో నాయకులు లేనిలోప మనుపడుచున్నదనియు సర్ ఎ. పి. పాత్రోగా రనిరి.

హుసేను ఇమాముగారు, బర్మా నుండి వచ్చినవారికి ఇండియాప్రభుత్వంవారు ఖర్చుచేసి ఉద్యోగా లెందు కివ్వాలనియు, బర్మా చీనాల రక్షణకై వచ్చిన అమెరికాసేనలకు ఇండియాప్రభుత్వం ధనసహాయము చేయరాదనియు, బర్మానుండి పారివచ్చినసేవలకు ఎవరు ఖర్చులిస్తున్నారో తెలుపలేమనియు ప్రశ్నించిరి. ఊరక నోటులుఅచ్చువేయుటకన్న అమెరికానుండి పెండిలంగారాలు తెప్పించుకోవాలనియు సూచించిరి.

హుస్సేను ఇమాముగారు యింకను మాట్లాడుచుండగ సభ ముగిసెను.

మారెత్ పంక్తికి ఇవతల యుద్ధము

మిత్రసేనలకనుకూలపరిస్థితి ఏర్పడునని ఆశ

లండను, మార్చి 25:—

మారెత్ కోటలపంక్తినుండి మొదట వెనుకకు త్రోయబడినను తిరిగి అచ్చటికి వచ్చి స్థిరపడిన జర్మనులంతటితో నిలువక ఆక్రమణముగా ముందుకువచ్చి అష్టమ బ్రిటిషుసైన్యము మొదట ఉన్నస్థలములకును మారెత్ దుర్గశ్రేణికిని మధ్యనున్న ప్రదేశములో ఒకచోటపోరాటము సాగించుచున్నట్లు మిత్రమండలి కేంద్రస్థానమునుండి తంతి వచ్చింది. కాని దుర్గశ్రేణిలో ఒకచోటును ఇంకను బ్రిటిషువారు వదలకుండ స్వాధీనమునందుంచుకొన్నట్లు ఆజ్ఞియర్న రేడియో ప్రకటించెను. ఇచ్చట శత్రువు అపరిమిత నష్టమునకు లోనగుచున్నను సరకుకొనక తన సైనికదళములను ఒకదాని వెంబడి ఒకదానిని యుద్ధమునకు పంపుచున్నాడు.

నిన్న ఇరువైపులవారిని ఫిరంగులతో చాలాసేపు పోరాటము కొనసాగెను.

జపానుకు ఈశాన్యమున

జపానుండి ఈశాన్యంగా బయలుదేరిన మరొక అమెరికనుసేన కూడ కోస్తాను చేరుకొన జూచుచున్నది. ఇట్లు జరిగినచో మారెత్ ప్రాంతమున గల జర్మనుసేన ఉత్తర ట్యూనీసియా లోనికి పారిపోవుటకు దారి లేకుండ పోవును.

ఫ్రెంచిసేన

దక్షిణ ట్యూనీసియాలో పాటెక్ జెడు పరస్సువద్ద ఫ్రెంచిసేన శత్రువు నెదుర్కొనెను. ఫ్రెంచివిమానములు స్పాక్సు విమానాశ్రయముపైన బాంబులు వేసినవి.

ఉత్తరట్యూనీసియా

ఉత్తర ట్యూనీసియాలో ప్రథమబ్రిటిష్ సైన్యము ఫిరంగుల మరఫిరంగుల మరుగున ముందుకునెట్టుకొనివచ్చి జెబెల్ అబియాదుకు 3 మైళ్ల వాయవ్యమున గల జెబెల్ దహ్రానా తిరిగి స్వాధీనపరచుకొనినది. రెండురోజుల క్రింద వారు పట్టుకొన్న నెఫ్సా జెబెల్ దహ్రానాకు ఒక మైలుదూరము. ఇది రెండవ బ్రిటిషు అధీనమునకు వచ్చుటవల్ల జెబెల్ అబాయిదులో వారికిగల ముఖ్య స్థావరమునకు ప్రస్తుతము అపాయము తప్పినదని చెప్పవచ్చును. శత్రుసైనికు లెవ్వరునను తప్పించుకొని పోగలుగలేదు. బ్రిటిషువారి సైనికసమష్టము అత్యల్పము. కొండవద్ద కందకములలో దాగికొనియున్న జర్మనులను వెడలగొట్టి కొండను ఆక్రమించిరి. ఈ కొండ మీద నుండియే జెబెల్ అబాయిదుపైకి జర్మనుఫిరంగులు గుండ్లు ప్రేల్చుచుండెను.

అమెరికా మంత్రిప్రకటన

వాషింగ్టను, మార్చి 25:—

అమెరికా సంయుక్తరాష్ట్ర యుద్ధశాఖామాత్యులసస్టిమ్సనుగారు ట్యూనీసియా యుద్ధమునసరించి చేసినప్రకటన ఇట్లున్నది-

"ట్యూనీసియాలో మిత్రమండలి సేనలపై చేయి కాగలనని ఆశపడుటకు వీలున్నది. మారెత్ ప్రాంతమున ఇన్నాళ్లు పోరాటము సాగినప్పటికి కోటలవద్ద బ్రిటిషు సేనను ఎదుర్కొనుటలో రామెలు ఉద్ధతి ఇంకను తగ్గలేదు. కాని ఇచ్చట పనిచేయుచున్నన్ని మిత్రమండలి విమానములు ఇంతవరకు ఉత్తరాఫ్రికాలో ఎచ్చటను ఎన్నడును పొడచూపలేదు. మిత్రమండలివారు తాము కోల్పోవు విమానములకన్న నాలుగింతల శత్రువిమానములను కూల్చుచున్నారు. రామెలుగారి సైనికులకన్న బ్రిటిషు అమెరికను సైనికులు ఎక్కువబల సామర్థ్యములను వెల్లడించిరి.

భారత అసెంబ్లీ

(1-వ పేజి తరువాయి)

కుటుంబములకు ప్రభుత్వము దర్శనసహాయము చేయజాలదు. తదితరుల విషయములో వారి కుటుంబములకు జీవనాధారములను కల్పించుకొనుటకై జోషీగారి సిఫార్సులను అనుసరించి కమీషనర్లు పాలింపబడురాష్ట్రములలో ఎక్కువ ఆర్థికభారము నగవర్నమెంటు చూపుచున్నారు. అనధికార ప్రముఖులు జెయిళ్లను సందర్శించుపద్ధతి ఆయా రాష్ట్రములయందు అమలులోనున్నది. కొన్ని రాష్ట్రములలో శాసనసభ్యులే జెయిళ్లను చూచిరాగల ప్రేక్షకులుగా నియమింపబడుచున్నారు. రాష్ట్రీయ సంబంధమైన వ్యవహారములలో ఢిల్లీ అసెంబ్లీ సభ్యులు జోక్యం కలుగజేసికోరాదు.

1942 సం॥ లో సత్యాగ్రహ ఖైదీలను విడుదలచేయగా 8 మాసాలైన పిమ్మట తిరిగి యీ కాంగ్రెసు వారే తిరుగుబాటు సాగించిరి. ఇటువంటివారు యుద్ధ కార్యక్రమములకు తోడ్పడగలరని కేంద్ర శాసనసభ్యులు గ్యారంటీ యివ్వగలరా?

ప్రభుత్వవిధాన వివరణ

ఇండియా దేశరక్షణకు కాంగ్రెసు సభవారు తోడ్పడగలరనుటకు నమ్మకమైన ఆధార మండవలెను. కాంగ్రెసుసభవారి తీర్మానము యథావిధిగా ఉన్నంతకాలము, గవర్నమెంటువారు లేనిపోని ప్రమాదములను తెచ్చిపెట్టుకొనజాలరు.

దేశపరిస్థితుల ననుసరించి ఈ నిర్బంధములకు కల్పింపబడినని బంధనలు అమలులో నుండును. యీ ఖైదీలు మితిమీరి లేకుండా జెయిలులో ఉంచబడరు. జెయిళ్లలో జనసమర్దనకూడా ఎక్కువగానే ఉంది. ప్రస్తుత పరిస్థితులు గవర్నమెంటుకు సంతోషకరముగా లేవు. ఈ ఖైదీలను వీలైనంతవరకు జాగ్రత్తగా గమనించి విడుదలచేయదగిన సందర్భాలలో గవర్నమెంటు తప్పకుండా విడుదలచేసెదరు. కాని వారికి వర్తించెడి నిబంధనలను గూర్చి పునర్విమర్శ చేయుటకై ఇప్పుడవకాశములేదు.

ఎవరైనా కొందరు ఖైదీలవిషయములో ప్రత్యేకంగా విమర్శించుట కిప్పుడు వీలుకాదు. ఆవిషయముల చర్చించుటకు ముందుగా సభ్యులు తమకోరికను తెలియజేసియుండవలసినది. అన్యథగా యిప్పుడావిషయాలు చర్చింపజాలను. ఏవైనా కొన్ని సందర్భములలో ప్రత్యేకంగా దరియాప్తు చేయగలను గాని, వందలకొలదిగానున్న రాజకీయఖైదీలందరి విషయమై పరిశీలింపలేనుకొనజాలను.

సభలో బకరు:—సత్యమూర్తిగారిమాట ఏమిటి?

హోంమెంబరు:-సత్యమూర్తిగారు, విడుదల చేయబడిరి. ఆయన జెయిలులో ఉండగా గవర్నమెంటు చూపవలసిన శ్రద్ధకూడ వత్తు చూపించియున్నారు. ఏసెమ్యాటీ ఖైదీ ఎవరైనను ఉద్యమంలోకి తిరిగి పాల్గొనుటకు వీలులేనంత అశక్తుడై వ్యాధిబాధితుడైనయెడల అట్టి వానిని రాష్ట్రీయ ప్రభుత్వాలు విడుదల చేయగలవు

నేటితో అనధికారసభ్యుల తీర్మానముల దినము అంతమైనది. రాబోవు శాసనసభ సమావేశంవరకు ఆ తీర్మానమును గూర్చిన చర్చ నిలిపివేయబడెను.

సభ తిరిగి రేపు సమావేశమగును.

కళేశ్వరరావు పంతులు గారి ఆరోగ్యము

మద్రాసు, మార్చి 26:—

ప్రభుత్వమువారిచే నిర్బంధమునందుంచబడిన శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారు, దస్తగ్యాళ్ళచే చాలకష్టములకు బాధపడుచుండిరి. తరుచు జ్వరముగూడ లేగలయన్న దనియు, వీనివలన ఆరోగ్యము చాల క్షీణించి, శూరము 150 పౌనులకుండి 106 పౌనులకు తగ్గిపోయినదనియు తెలియుచున్నది.

బి. జగన్నాథదాసుగారు

శ్రీ బచ్చు జగన్నాథదాసుగారు ఎం. ఎ. ఎల్. ఎల్., అడ్వకేటు, యిటీవల అస్వస్థతకు మన్నంకున నిర్బంధమునుండి విడుదల చేయబడి తాండవరంలో వుంటున్నారు, వారి స్వస్థతనుగు జరంపురం వెళ్లి కొంతకాలమువుండుటకు ప్రభుత్వమువారంగీకరించిరి.

ఉద్యోగులబదిలీలు

పి. సుబ్బరావుగారు, గిండీ ఇంజనీరింగు కాలేజి ఎక్జిక్యూటివు ఇంజనీరింగు ఇన్‌స్పెక్టరు జూను 6 తేదీనుండి పించను పైకొనుటకు నుండుగ 1 నెల 14 దినములు సెలవొసంగబడిరి.

పి. ఎఫ్. జాలరసుగారు, విశాఖపట్నం డివిజనలు ఎలక్ట్రికలు ఇంజనీరుగారు 70 రోజులు సెలవొసంగబడిరి. వారిస్థానే పి. వంకట్రామయ్యగారు అసిస్టెంటు ఇంజనీరు నియమింపబడిరి. వారిస్థానే హెచ్. ఎస్. కృష్ణమూర్తిగారు అసిస్టెంటు ఇంజనీరుగ నియమింపబడిరి.

భారత అసెంబ్లీ

(1-వ పేజి తరువాయి)

కుటుంబములకు ప్రభుత్వము దర్శనసహాయము చేయజాలదు. తదితరుల విషయములో వారి కుటుంబములకు జీవనాధారములను కల్పించుకొనుటకై జోషీగారి సిఫార్సులను అనుసరించి కమీషనర్లు పాలింపబడురాష్ట్రములలో ఎక్కువ ఆర్థికభారము నగవర్నమెంటు చూపుచున్నారు. అనధికార ప్రముఖులు జెయిళ్లను సందర్శించుపద్ధతి ఆయా రాష్ట్రములయందు అమలులోనున్నది. కొన్ని రాష్ట్రములలో శాసనసభ్యులే జెయిళ్లను చూచిరాగల ప్రేక్షకులుగా నియమింపబడుచున్నారు. రాష్ట్రీయ సంబంధమైన వ్యవహారములలో ఢిల్లీ అసెంబ్లీ సభ్యులు జోక్యం కలుగజేసికోరాదు.

1942 సం॥ లో సత్యాగ్రహ ఖైదీలను విడుదలచేయగా 8 మాసాలైన పిమ్మట తిరిగి యీ కాంగ్రెసు వారే తిరుగుబాటు సాగించిరి. ఇటువంటివారు యుద్ధ కార్యక్రమములకు తోడ్పడగలరని కేంద్ర శాసనసభ్యులు గ్యారంటీ యివ్వగలరా?

ప్రభుత్వవిధాన వివరణ

ఇండియా దేశరక్షణకు కాంగ్రెసు సభవారు తోడ్పడగలరనుటకు నమ్మకమైన ఆధార మండవలెను. కాంగ్రెసుసభవారి తీర్మానము యథావిధిగా ఉన్నంతకాలము, గవర్నమెంటువారు లేనిపోని ప్రమాద

ఉత్తర సర్కారు జిల్లాలలో

A. S. T. F. రోడ్రిగజ్ కంపెనీవారిచేత తయారు చేయబడిన పచ్చియెముకల పొడి, ఉడకబెట్టిన యెముకలపొడి, కొమ్ము గిట్టలపొడి, మరియు అన్ని పైరులకు వనికివచ్చు నిత్రము ధరువులు అమ్ముటకు మంచి పలుకుబడిగల ఏజెంట్లు కావలెను.

బలుసు వెంకట కృష్ణారావు,
చీఫ్ ఏజెంటు & డిస్ట్రిబ్యూటరు.

A. S. T. F. రోడ్రిగజ్ కంపెనీ, గుడివాడ - బెజవాడ.

దేవాలయ పరిశుభ్రతకు



శుభ్రతకు వైదగ్ధ్యమునకు దగ్గర సంబంధము కలదు. ఆచారనియమములలో శుభ్రముగా స్నానము చేయుటకు మనము పరిశుభ్రమైన సబ్బునే వాడవలెను. సబ్బులో మేరో యుండవచ్చును. కాని గోద్రెజ్‌యొక్క అన్ని టాయిలెట్సుకు వలెనే గోద్రెజ్ చందనసబ్బులో గూడ స్వచ్ఛమయిన, మేలైన, మూలికా తైలములు, ఎస్సెన్సులు, ధారాళముగా వాడబడినవి. ఏవిధమగు జంతుకొవ్వును కలియదు. గోద్రెజ్ చందనసబ్బు, స్వచ్ఛమైన సైరూరు చందనతైలముతో తయారుచేయబడినది. అది హాయి సరోల్పు, చల్లని మనోహరమగు సువాసనగల నురుగును పుట్టించును. మీరంతటి యీ సూచికా తైలముల నురుగు రోమకూపములను శుభ్రపర్చి, చర్మము మొదలగు మలినములను కలియుటం. చల్లదనము చేకూర్చును. గోద్రెజ్ పెర్ఫ్యుమ్ చందనసబ్బుకంటె స్నానములకు మంచిది వేరేకలదా యని మనలో కునుము ప్రశ్నించుకొని, నిష్పక్షపాతముగా పరీక్షా సము చెప్పకోవచ్చును. ఎందువల్ల నగా, కరరము దేవునియొక్క ఆలయము.

గోద్రెజ్ లిండ

క్రిమి సంహారకము, చికిత్సా గుణములు గల వేపమానె అక్షణములు గలది.

జెం. 1 జెం. 2
పత్తి కౌండల్ లిండ(నీం). ఫ్యామిలీ టర్కిష్ బాత్ షేవింగ్ స్టిక్ షేవింగ్ 'కౌండ్'

మూటికి, మూరుపాల్లు పరి శుద్ధమైన దనియు, జంతువుల కొవ్వు పేర్లలేదనియు గ్యారంటీ యివ్వబడినవి.

Godrej Sandal
'chavi' brand

గోద్రెజ్ చందన టాయిలెట్ సబ్బులు

గోద్రెజ్ సోప్సు లిమిటెడ్.. కోయంబత్తూరు (బి. భ. ఎస్. టి. టి.)



ఆంధ్రదేశ వార్తలు

తిరుపతి

తిరుపతి, మార్చి 21:—

మార్చి 21:—తిరుమల తిరుపతి దేవస్థాన కమిటి నిన్నటిదినము సాయంత్రము కమిటి అధ్యక్షులు శ్రీ వి. రఘునాథరెడ్డిగారి అధ్యక్షత క్రింద జరిగినది. అందులో దేవస్థాన సిబ్బందికిలకు మార్చి 1 తేదీ నుండి యుద్ధబత్తాలు గవర్నమెంటు యు త్తరువు మేరకు యిచ్చుటకు తీర్మానించబడెను. (స్వ. వి.)

కడప

మార్చి 22:—కడపజిల్లా బోర్డుపక్షమున శ్రీ టి. కాసయ్యగారు చిన్నపురి విశ్వవిద్యాలయ సెనేటు సభ్యులుగా ఎన్నుకొనబడిరి.

21 తేది కమలాపురములో గ్రామపోటీ ఆటలు జరిగినవి. కమలాపురం వారికి షీల్డు వచ్చినది. కడప డిప్యూటీ కలెక్టరుగారు గెలుపొందినవారికి బహుమతుల నొసగిరి. (స్వ. వి.)

బందరు

మార్చి 23:—

బందరు వాస్తవ్యులును సుప్రసిద్ధ వైశ్య ప్రముఖులునగు శ్రీ తిటవర్తి నాగపోతరావు శ్రేష్ఠిగారు వారి జ్యేష్ఠకుమారుని వివాహ సందర్భంగా పెక్కుసంస్థలకు దాదాపు రెండువేల రూప్యముల విరాళములు నొసంగిరి. (స్వ. వి.)

పాణ్యం

నంద్యాల, మార్చి 23:ప్రపంచకాంక్షితై పాణ్యం గ్రామమునందలి శ్రీ మీనాక్షీసమేత సోమేశ్వరస్వామి, శ్రీరామస్వామి, శ్రీవెంకటాద్రిస్వామి దేవాలయములందు ఆదివారము రోజున అర్చనలు జరుపబడెను. దేవాలయ ధర్మకర్తలగు శ్రీయుత పి. వి. భీమసేనరావు, శ్రీయుత వై. పుల్లారెడ్డిగార్లు వాటి నేర్పాటు గావించిరి. ఆసందర్భమున జరిగిన యొక బహిరంగసభలో పలువురు పుపన్యసించిరి. (స్వ. వి.)

బెజవాడ

మార్చి 22:— నిన్నటిదినము శ్రీమతి సూర్యావతి మహంతి, కృష్ణాజిల్లా కలెక్టరుగారి పతీమణిగారు శ్రీయుత రావుసాహెబు అప్పాటి కుటుంబరావు శ్రేష్ఠిగారి శ్రీ జయలక్ష్మీ భవనమున యేర్పాటుగావించిన వేసవి అన్నదానము ప్రారంభోత్సవము జరిపిరి. శ్రీ డి. మహంతిగారు కూడా హాజరయిరి. శ్రీ కుటుంబరావు శ్రేష్ఠిగారు పది సంవత్సరములనుంచి వేసవి అన్నదానము చలివేంద్రలు బీద ప్రజల నిమిత్తము యేర్పాటు గావించుచుండిరి. (బె. వి.)

నంద్యాల

మార్చి 23:—ఈ పురపాలక సంఘ కమీషనరుగా నియమింపబడిన శ్రీ డి. సి. బి. వెంకటరావుగారు, యిచటనుండి హిందూపురం మునిసిపాలిటీ కమీషనరుగా మార్చబడిన శ్రీ హైదరల్లీ ఖాన్ గారినుండి సదరు పదవిలో బాధ్యతలు స్వీకరించిరి.

స్థానిక వైశ్య ప్రముఖులగు శ్రీయుతులు కొప్పరపు రామయ్యశెట్టిగారు, కీర్తిశేషులగు శ్రీ కొప్పరపు శేషయ్యశెట్టి, శ్రీ వెంకటసుబ్బయ్యశెట్టిగార్ల జ్ఞాపకార్థము నూతనమైన నాట్యశాలనము మేడియందు 2 గదుల కట్టించుటకు గాను రూ 1,200 విరాళము నిచ్చుట కంగీకరించిరనియు, అందుకు వారికి కృతజ్ఞతను దెల్పుచు, శ్రీ వాసవీ భవన కార్యదర్శి శ్రీయుత రాజా పెద్దసుబ్బాయుడుగారు ప్రకటించుచున్నారు. (స్వ. వి.)

బరంపురం

మార్చి 22:—బరంపురం ఆంధ్రభాషాభివర్ధనీ సమాజ మందిరములో పైమండలి సాయిసంఘసభ్యుల సమావేశము నిన్నటి దినము జరిగెను. అందు నాటకకళపై ఒక ఉపసంఘము, చిత్రలేఖనము, కవిత్వము మొదలగు వానికి ఒక ఉపసంఘము, వ్యాసరచన వక్తృత్వము మొదలగు మరికొన్నిటికి మరిన్ని ఉపసంఘములు ఏర్పడినవి.

ఈ ఉపసంఘములు స్వభాషా సంవత్సరాదినాడు (ఏప్రిల్ 5) నాటక ప్రదర్శన, చిత్రలేఖన కవిత్వాదుల ప్రదర్శన, వ్యాసరచన, వక్తృత్వాదుల పరీక్షలు జరిపి బహుమానము లొసంగుటకు తీర్మానించబడెను. (స్వ. వి.)

విజయనగరం

మార్చి 20:—

విజయనగరం సబుకలెక్టరు శ్రీ సి. ఏ. గాబ్రిస్సన్ ఐ. సి. యస్. గారి అధ్యక్షతను ఈదినం పురపాలకసంఘ ఆవరణలో సభ జరిగెను. విజయనగరం సంస్థానం కలెక్టరు శ్రీ కె. యస్. అనంతరామన్ ఐ. సి. యస్. గారు పురపాలకసంఘ ఉద్యోగుల సంఘ నూతన భవనము తెరచిరి. కార్యదర్శి జె. వి. సూర్యనారాయణగారు తమ నివేదికను చదివిరి. శ్రీ బి. వి. సంజీవరావు (వైర్మెను) శ్రీ సి. పి. సుబ్రహ్మణ్యన్ (కమీషనరు) శ్రీ ఎమ్. పెరుమాళ్ రాజు (హెల్తుఆఫీసరు) గార్ల చిత్రములు నూతన భవనములో శ్రీ అనంతరామన్ గారిచే ఆవిష్కరింపబడెను. (స్వ. వి.)

విశాఖపట్నంలో తెల్లకాగితం సరఫరా

సంధ్యాలలో చక్కరకు గిరాకి

(మా విశేషకులనందనుండి)

విశాఖపట్నం, మార్చి 23:—

ఈ పట్టణమున కొద్దిరోజులక్రితం యేపూరుకు వెళ్లినా తెల్లకాగితం లభించుట బహు దుర్లభముగా నుండెడిది. కాని యిటీవల టిటాఘర్ పేపరుమిల్సు డిస్ట్రిబ్యూటర్ ఏ. పి. రాజు అండ్ కో (కాకినాడ) వారు స్థానిక వర్తకులకు దాదాపు 500 రీములు సప్లయిచేసిరి. ఈ వర్తకులు సదరు కాగితమును ప్రభుత్వమువే నిర్ణయింపబడిన కంట్రోలు ధరకు అనగా దస్తా 1 కి 0-4-0 లు చొప్పున, కొనే వ్యక్తులయొక్క చేవ్రాలు కాని, ఎడమచేతి బొటనవ్రేలి ముద్రకాని బిల్లుపైని తీసికొని న్యాయవాదులు, విద్యార్థులు, మున్నగువారికి ఒకదస్తాకు మించకుండా అమ్ముచున్నారు.

రేషనింగ్

ఫుడ్ రేషనింగ్ అవసరమైనపుడు అమలులో పెట్టుటకు ఈ పట్నంలో ప్రతియింటిలోను ఉన్న స్త్రీ పురుషుల యొక్కయు, పిల్లలయొక్కయు జనాభాలెక్కలు స్థానిక ఏ. ఆర్. పి. వారిచే తయారు చేయబడుచున్నవి.

సంధ్యాలలో చక్కెరకు గిరాకి

మార్చి 23:—ఈ పురమున చక్కెర కంట్రోలు ధరకు లభించుటలేదను కారణమున కొన్ని కాఫీహోటళ్లయందు చక్కెరకు బదులు బెల్లమును వాడుచున్నారు. ఈవిషయమును హోటలు యజమానులు ఆధికార్లకు నివేదించిరి. కంట్రోలు ధరకు గాక ఎక్కువధరకు యిచ్చుటి చక్కెర వ్యాపారులు చక్కెరను రహస్యముగా విక్రయించుచున్నటుల దెలియవచున్నది.

అనంతపురంజిల్లా పరిస్థితి

అనంతపురం, మార్చి 24:—

అనంతపురం జిల్లాలో శాంతిపరిస్థితి దినదినమునకు అధికమగుచున్నది. ప్రభుత్వమువారు ప్రజలకు కూలిపనులను అనేకచోట్ల ఏర్పరచినారు. ఇదివరలో ఏర్పరచినవి కాక మొన్నటిదినం అనంతపురం తాలూకా మట్లగొంది దగ్గర ఒక టెస్టువర్కు ప్రారంభింపబడినది. రెండువేలమందికి పైబడి కూలీలు హాజరగుచున్నారు.

ప్రభుత్వమువారిచ్చు సహాయమునకు తోడుగా వార్ ఆఫీషియల్ రిలీఫ్ కమిటీ ఒకటి స్థాపించుట కొందరు పెద్దలు ప్రయత్నించుచున్నారు.

కిరోసిన విక్రయ ఆదాయము దారిద్ర్యనివారణకు వినియోగం

బరంపురం, మార్చి 22:—

కంట్రోలు నిమ్నంక్రింద అమ్ముకొంటబడిన కిరసనాయిలు తాలూకు లాభ ఆదాయము బరంపురంతాలూకా దారిద్ర్యనివారణ నిధి అనేపేరుతో నిలవచేయబడినదనియు ఆ నిధి తాలూకు వడ్డీరు 2000/-లు బీదలకు దుప్పట్లు వస్త్రములు కొనియిచ్చి దరిద్రియు, కాళీజబ్బాల అనుక్రమం మూలంగావచ్చిన రు 6000/-లలోను రు 2000/-లు గంజాం కుష్ఠురోగనివారణసంఘము, లెప్పర్ కాలనీలకునిని యోగించబడునియు, మిగతా సొమ్ము బీదవారికి వస్త్రములు మొదలగు ధర్మకార్యములక్రింద ఖర్చుపెట్టబడునని బరంపురం సబ్ కలక్టరుగారు తెలుపుతున్నారు.

ఉరవకొండ కేసులో తీర్పు

అనంతపురం, మార్చి 24:—

కడచిన ఆగస్టు నెల 14వ తేదీన డా॥ కోషీగారి మోటారుకు అగ్గిపెట్టినారని దేశరక్షణ నిబంధనల క్రింద చేయబడిన నేరారోపణ అనంతపురం జిల్లాజడ్జిగారికోర్టులో విచారణ జరిగి, నిన్నటిదినం తీర్పు చెప్పబడెను.

సుర్రం చిన్నవెంకన్న అనునతనికి మాత్రం 1942 సం॥ మూడవ ఆర్డినెన్సు క్రిందను, 435 ఐ. పి. సి. సెక్షన్ క్రిందను రెండు సంవత్సరముల శిక్షయును, 5 వందలరూపాయల జుల్మానా యున్న విధింపబడెను. జుల్మానా చెల్లింపనిచో ప్రత్యేమ్నాయంగా మరి 6 నెలల శిక్ష విధింపబడెను. శ్రీయుతులు సందా నారాయణప్ప, ఉ. ఉరుకుందప్ప, బి. బసప్ప, ఎం. సి. నరసింహులు, బుపనగారి నారాయణప్ప, మాలపాటి వెంకటస్వామి, సుర్రం రామయ్యగారలపైకూడా 120 (బి) సెక్షన్ క్రిందను దేశరక్షణ నిబంధనల క్రిందను ఫిర్యాదు చేయబడియుండెను గాని వారందరు విడుదలచేయబడిరి. (స్వ. వి.)

నిడుబ్రోలు ప్రాంతాన కలరా

నిడుబ్రోలు, మార్చి 23:—

యిచ్చటకు 3 మైళ్లలో యున్న జడవల్లి గ్రామములో 5 గురికు కలరావ్యాధి తగిలి 3 గురు మరణించినట్లును, యీ సమీపములో యున్న వల్లభరావు పాలెంలో స్ఫోటకము 5 గురికు తగిలినట్లు వార్త తెలిసినది. వల్లభరావుపాలెంకు ప్రాన్సుర్ హెల్త్ యినస్పెక్టరుగారు వెళ్లి వ్యాధి ప్రబలకుండా తగు యేర్పాటు చేయుచున్నారు. (స్వ. వి.)

మ్యా గ్లోబ్

NEW GLOBE

26—3—43 శుక్రవారం నుంచి ప్రతిరోజు సాయి॥ గం॥ 3-30, 6-30 లకు మంగళ, శుక్ర, శని, ఆదివారాలలో రాత్రి గం॥ 9-30 లకు.

JOAN CRAWFORD నటించిన

THEY ALL KISSED THE BRIDE

కొలంబియా చిత్రము.

Melvyn DOUGLAS ... Roland YOUNG

ప్రేక్షకులారా, కడుపుబ్బ నవ్వుకోండి ...ఆ హాస్యాన్ని ఆనందించండి

ఇంతమట్టుకు యెన్నడు తీయనట్టి హాస్యచిత్రం.

బ్రిటిష్ పాలకులాంటువారి వార్తలు.

AIRMAIL EDITION.

రాక్సీ ROXY

26—3—1943 శుక్రవారంనుంచి ప్రతిరోజు సాయంత్రం గం॥ 6-30, 9-30 లకు శుక్ర, శని, ఆది, సోమవారాలలో మధ్యాహ్నం గం॥ 3-30 లకు మ్యాటినీలు.

Dorothy LAMOUR యొక్క ఉత్తమ చిత్రం

"ALOMA OF THE SOUTH SEAS"

అద్భుతమైన టెక్నికలర్ చిత్రం

దక్షిణసముద్రమధ్యగల ఉష్ణదేశపు నవ్యాద్యాన వనసౌందర్యము

30—3—43 మంగళవారం నుంచి

Ronald COLMAN నటించిన

"THE LIGHT THAT FAILED"

కళ్ళు బలమందుటకు నుండుము.

ఆర్షరసాయనశాల, ముంబాయి.

అమృతోపమ ఔషధములకు నిలయం

ఇండియన్ బ్యాంకు లిమిటెడ్

హెడ్డాఫీసు:-ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు, నార్త్ బీచిరోడు-మద్రాసు.

లోకల్ ఆఫీసులు: ఎస్ప్లనేడ్, మౌంటు రోడు, టిప్లికేన్, మైలాపూర్, త్యాగరాయనగరు, పురసవాకం.

దక్షిణ యిండియాలోను బొంబాయిలోను అన్ని ముఖ్యమైనచోట్లను బ్రాంచీలు సబ్ ఆఫీసులు కలవు.

అనుమతిపొంది చందావేయబడియున్న మూలధనము రు 60,00,000
కిట్టించిన మూలధనము (28-2-43) రు. 27,07,670
రిజర్వ్ ఫండు (28-2-43) రు. 27,71,400
మొత్తం రాబడులు రు. 6 కోట్లకు పైగా

అన్నివిధములయిన బ్యాంకింగు వ్యాపారము చేయబడును

వివరములకు బ్యాంకు తాలూకు యే ఆఫీసుకైనను వ్రాసి తెలిసికొనవచ్చును.

ఎన్. గోపాలఅయ్యర్,
సెక్రటరి.

రూ 60,000 ల ఆభరణాలు యిచ్చివేయబడుచున్నవి

మా మినర్వాగోల్డు అందరికి తెలియుటకు ప్రస్తుతం, 6 తులాల మినర్వాగోల్డు, ఒకజత చెవిపోగులు ఒకజత ఫాన్సీగాజులు, 2 ఉంగరాలు గల ఒక సెట్టును యాంతిక్రిగాపు తీసివేయక మునుపే వ్రాసుకొనువారికి, యిచ్చివేయ నిశ్చయించుకొంటిమి. ఈ బంగారం గీటురాతిపై అసలు బంగారంవలె వుంటుంది, అసలు బంగారముతో కలుస్తుంది. బొమ్మ గల కొటేషన్లు, పూర్తివివరాలు ఉచితం. 1 (2-79)

MINERVA GOLD CORPORATION.
(A. Pt.) PUTLIGHAR, AMRITSAR.

తల్లిపాలు పిల్లల జన్మహక్కు. గనుక పిల్లలను తల్లిపాలతో పోషించుటయే తల్లిదండ్రుల కర్తవ్యము.

పండిత దోరి రామ శాస్త్రులవారి స్త్రీ రక్షణ

తల్లి ఆరోగ్యము లోపించిన పిల్లలకు చాలినన్ని పాలలేక పిల్లలు తుదకి కన్నుమూసెదరు. [illegible] జబ్బులకు పోట్టుం. గన్నుల [illegible] ఆరోగ్యకరమగు శిశువు జన్మించును. [illegible]

ఆయుర్వేద నిలయము, బెజవాడ.



పక్షికి ఫ్లైగ్రాలో మీ విత్తు పోయండి, రక్షించుకోండి. గాని పరుగెడ్డర, వాన్లను మన్నను మారదు. దానిలో బలమైన డిటోహాము కలదు.

ఇండియాలో చిన్నపిల్లలు పూలుపోలె శ్రేష్ఠురంగలదు. వాటివల్ల చలిజ్వరాలు, అతిసారం, రావచ్చు.

మీ బిడ్డ సౌఖ్యానికి సన్‌షైన్ గ్లాక్సో

గుంటి స్టోర్సన్నిట్లోను దొరుకుతుంది. SUNSHINE Glaxo GL.

యజమానులు దీని ధరను హెచ్చించుచున్నారు.

26—3—43 శుక్రవారం నుంచి

4-వ వారం

కర్దార్స్ అద్భుతచిత్రం.

KARDAR PRODUCTIONS

శారదా

నిర్మలకుమారి, మెహతాబ్, ఉల్లాస్, వస్తి

పాల్గొన్న చిత్రము.

'నిర్మలకుమారి, సౌందర్యరాశి, నక్షోజనిపాత్ర. నిర్వహించింది—నోరులేని వనిత. ఆడంబరంలేని అందకత్తె. ఆహ్లాదకరమైన ఆమె గానము, సరవళ్ళతనం కలిగించును.

ప్రతిరోజు 2 ఆటలు సాయంత్రం గం॥ 6-15, 9-30 లకు.

శని, ఆదివారాలలో మధ్యాహ్నం గం॥ 3-15 లకు మ్యాటినీ.

గమనించండి. గురువారాలలో సాయి॥ గం॥ 6-15 లకు ఒక్క ప్రదర్శనం మాత్రమే.

★ స్టార్ లో ★



తమిల్ నాడు టాకీస్,
26 మౌంటురోడ్డు - మద్రాసు.

త్వరలో వచ్చుచున్నది!

హరిశ్చంద్ర (కన్నడము)

సుబ్బయ్య నాయుడు.. B.S. రాజా అయ్యంగార్
నాగేంద్ర రావు..... G.V. కృష్ణమూర్తి రావు..
లక్ష్మి బాయి..... M.V. మరి రావు.....

STUDIO: PRAGATI
FAMOUS TALKIE RELEASE

ALL INDIA DIRECTORY
(IN ENGLISH)

A necessity for every ambitious dealer. Invaluable guide for trade with every Province and state of India. Contents: Addresses of 5,000 wholesale traders, manufacturers and produce of Principal towns, Markets for raw and manufactured goods, Notable trade centres. Advisory department profitable arts crafts, Papers periodicals and valuable informations on many other useful subjects. PP 340 Rs. 2/8/-
COMMERCIAL SYNDICATE,
Chowk Mati, Lahore.
7 (2-79)

HEWLETT'S
హ్యూలెట్సు మిక్చర్
ఎల్లప్పుడు
అజీర్ణము
కడుపులోని
వ్యాధులకు
నవనయస్సునైనను
నిరపాయకరమైనది.
70 ఏండ్లుగా శాస్త్రీయంగా కోలుకొనినది
K-23
కెమిస్టు లందరివద్దను, బజార్లలోను దొరకును.

స్త్రీలకు ఆరోగ్యమును సౌఖ్యజీవనమును
ముట్టు నొప్పి, క్రమము తప్పి బహిష్టు అగుట, తెలుపు, ఎరుపు, హిస్టీరియా నివారణ అగుటకు
శాంతిఅశోక
శాంతిపురం, తణుకు పో॥ గో॥ జిల్లా.
ఈ పేరంట్సు:
శ్రీ కృష్ణ జనరల్ స్టోర్సు, తణుకు.

తూ. గో. డెల్టాలో రెండవపంటకు నీరు

పబ్లికువర్క్సు శాఖవారి అశ్రద్ధ

కాకినాడ, మార్చి 24:—

ఈ నెల 21 వ తేదీని కాకినాడలో తూర్పు గోదావరిజిల్లా సంఘంవారి సాలుసరి సభ జరిగింది. ఈ సౌగ్యశుడు లక్కరాజు సుబ్బారావుగారు అగ్రాసనాధిపత్యం వహించారు.

సభవారు యీ విధంగా కొన్ని తీర్మానాలను చేశారు.

రెండవపంటకు నీరు

"గోదావరి తూర్పు డెల్టాలోని భూములకు రెండవ పంటకు కావలసిన నీళ్లను అందచెయ్యడం విషయంలో పబ్లికువర్క్సు శాఖవారు చాలా అశ్రద్ధ పనిచేస్తున్నారు 10 యేళ్లనుండి ప్రతి సంవత్సరమున్నూ గోదావరి నదిలో నీళ్లు 8 వుండేవి. ఇప్పుడు 6.5 వున్నాయి. ఈ శాఖవారు హెడు వర్క్సుకు పైగావున్న యేటిలోను పెద్ద కాలవలోను బాంకి కాలువలో చొప్పలు అడుపరకున్ను యిసుకదిబ్బలను తీయించనే లేరు. డ్రెడ్జీలద్వారాగాని కూలీలద్వారాగాని వీరిపనిని చేస్తే కలుగకుండా వుండేటట్టు యిప్పుడు వీరి అశ్రద్ధవల్ల పంటలకు కలుగుతుందని రైతులు భయపడుతున్నారు. రెండవపంటకాలూకు పైరులు యెండిపోవడానికి ముందుగానే ఈ పనులను చేయించడానికి తగిన యేర్పాటులను చేయవలసిందని యీసంఘంవారు మదరాసు దొరతనంవారిని కోరుతున్నారు.

పంచాయితీల బిల్లు

పంచాయితీల బిల్లువిషయమై ప్రభుత్వ సర్టియాలు చాలా అసంతృప్తికరంగానే వున్నాయనియు సహకారసంఘాల డైరెక్టరు గారు వ్యవసాయశాఖ డైరెక్టరుతోను సమాన దర్జాగల వక అధికారి పంచాయితీల కమీషనరయినను తెలుపుతూ వుండాలనియు పంచాయితీలకు స్వతంత్రాధికారం వుండాలనియు పన్నులను వసూలుచేయడానికి పంచాయితీల కధికారం వుండాలనియు ఇదికాకుండా భూమిశిస్తులో రూపాయికి రెండణాల చొప్పున పంచాయితీకు ఇస్తూవుండాలనియు బలమైన తీర్మానం చేయబడెను.

కోరంగిదీవిప్రాజెక్టు

కోరంగిదీవిమీద అక్విడక్టును కట్టించి కోరంగిదీవిప్రాజెక్టును త్వరలోనే పూర్తి చేయవలెనని దొరతనంవారిని కోరుతు ఒకతీర్మానం చేయబడెను.

ఒంగోలు డివిజన్ పశువుల సంత

చింతగుంపల్లి అంబోతుకు ప్రథమ బహుమతి

ఒంగోలు, మార్చి 22:—

ప్రభుత్వ పశువైద్యశాఖవారిచే ఏర్పాటు గావింపబడిన ఒంగోలు డివిజన్ పశువులసంత ఈరుగూడి గ్రామములో 20-3-43 తేదీన జయప్రదముగజరిగినది. ఈసంతకు ఒంగోలు, బాపట్లతాలూకాల నుండిపశువులలో శ్రేష్ఠమైనవి సుమారు120పశువులు ప్రదర్శనములో పాల్గొనినవి. ప్రదర్శనము చూచుటకు చుట్టుపట్లనుండి సుమారు నాలుగు వేలమంది జనులు వచ్చిరి. ప్రదర్శనమును సందర్శించుటకు జిల్లా వెటరినరీఆఫీసరు పి. మార్గబంధు మొదలియారుగారు బెజవాడనుండి వచ్చిరి.

బహుమతులు

మంచిజాతి పశువులకు 12 రజతపాత్రలను 8 కొక్కపు బహుమతు లొసంగబడినవి. బహుమానములు ఈరుగూడి నివాసి, కొప్పరైతు కుటుంబము వకు చెందిన శ్రీ కూవం వీరయ్యగారిచే పంచిపెట్టబడినవి. చింతగుంపల్లెవాండి వచ్చిన అంబోతుకు ప్రథమ బహుమాన మొసంగబడినది.

టూరింగ్ వెటరినరీ సర్జన్ గారైన శ్రీ ఎం. కామేశ్వరరావుగారు రైతుల సహాయము వలన ప్రదర్శనమునకు వచ్చిన పశువులకు ఉచితముగ మేత, నీటి సౌకర్యములు కలుగచేసిరి. పశువులసంతల ఆవశ్యకత, పశువుల అభివృద్ధిగూర్చి శ్రీయుత కామేశ్వరరావుగారు ఉపన్యసించిరి.

ఆహారపదార్థాల సమస్య

ఆహారసమస్యపై ఈ క్రింది తీర్మానము గావింపబడెను:—

పరిధాన్యం మొదలయిన ఆహార పదార్థాలను విరివుగ యీజిల్లానుంచి మిక్కిలి విస్తారంగా యెగుమతి చేస్తూవున్నారు. అందువల్ల యీ జిల్లాలో వీటి నిలవ మొత్తం క్రమంగా తగ్గిపోతూవుంది. సెంట్రలు స్టోర్సువంటి ప్రధానసహకారసంఘం యూనియనులు, సెంట్రలు బాంకిశాఖలు మొదలైనవాటి యజమానులు తమవద్దవున్న ధనంతో ధాన్యాదులను విస్తారంగా కొని సరుపాయకరంగా వుండే ఆ యా స్థలాలలో నిలువచేయడానికిన్ని వాటిని ప్రజలకు అమ్మడానికిన్ని దొరతనంవారు యీ సంఘాల కన్నిటికి అనుమతిని యియ్యాలి. వీటిధరలు వక వేళ తగ్గిపోతే యీ సంఘాలకు నష్టం రావచ్చు. అలాగు నష్టం వస్తే దాని పూర్తిచేయడానికి కావలసిన ధనమును యిస్తామని దొరతనంవారు గారంటీ చెయ్యాలి. (ఒ. వి.)

ప. గోదావరి జిల్లాబోర్డు అధ్యక్షుని ఎన్నిక

ఏలూరు, మార్చి 22:—

క్రొత్తగా ఈ మధ్య నామినేషన్లమూలముగా పునరుద్ధరింపబడిన పశ్చిమగోదావరి జిల్లాబోర్డు ప్రథమ ప్రత్యేకసమావేశ మొకటి నేటిమధ్యాహ్నము బోర్డునకు అధికారరీత్యా అధ్యక్షులును, జిల్లాకలెక్టరుగారును నైన శ్రీ రా. బ. టి. ఎస్. రాజమయ్యగారి అధ్యక్షతను జరిగెను. సభ్యులందరును, పెక్కురు జిల్లాపౌరులును హాజరైరి.

సభ్యులందరూ రాజభక్తిప్రమాణము దీసికొనిన పిమ్మట జనాబ్ పాపాసాహెబుగారు బోర్డు అధ్యక్షులుగా శ్రీ గ్రంధి వెంకటరెడ్డిగారిని ఉపపాదింపగా శ్రీ గూడూరి శ్రీరాములుగారాయుపపాదనను బలపర్చిరి. శ్రీ వెంకటరెడ్డిగారు లేకగ్రీవముగా ఎన్నుకొనబడిరి.

అయ్యంకి వెంకటరమణయ్యగారి సన్మాన సంచికలు

బెజవాడ, మార్చి 22:—

ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘ కార్యదర్శి శ్రీ వాతూరి నాగభూషణంగారిట్లు వ్రాయుచున్నారు.

తెలుగులోను, ఇంగ్లీషులోను పై సన్మాన సంచిక లచ్చపడుచున్నవి. వీనికి వ్యాసము ఇంకను వ్రాయదలచువారు మార్చి నెలాఖరులోపల శ్రీయుత పి. కొండారెడ్డిగారు, ఆంధ్ర యూనివర్సిటీ లైబ్రరీ, గుంటూరు చిరునామాకు పంపవచ్చును.

ఆంధ్రదేశము నందలి వివిధ గ్రంథాలయములవారు తమతమ భవనముల యొక్కయు, తమసేవకు సంబంధించినట్టియు బ్లాకులు, ఫోటోలు పంపుచో వీనిలో చేర్చుటకు వీలుండును. ఫోటోలు పగైరా నేరుగ ఆంధ్ర గ్రంథాలయప్రెస్ మేనేజరు పేరట గాంధినగరం-బెజవాడ చిరునామాకు చేర్చ గోరెదను.

హోటలు యజమానులకు కేసురద్దు

మదరాసు, మార్చి 24:—

మైసూరుకేఫ్ యజమాని కే. గోపాలాచార్, అసిస్టెంటు కాషియరు శ్రీ పి. రామకృష్ణారావుగార్లు తమ హోటలులో చిల్లర నాణెములు కూడపెట్టియుంచిరని దేశరక్షణ నిబంధనక్రింద నేరమునకై లేబడిన కేసును ప్రధానరాజధాని మేజిస్ట్రేటు యీ దినం త్రోసివేసెను.

స్థానిక వార్తలు

రాపోకలు

మదరాసు, మార్చి 26:—

రా॥ బి॥ యస్. జిగ్రజ్ గారు సివిలు సప్లయిల డిప్యుటీ కమిషనరు నిన్నరాత్రి బెజవాడకు డా॥ బి. వి. జే. గారు బెంగ్లూరుకు గవర్నరు సలహాదారుడు టి. ఆస్టిన్ గారు విరుగునగరకు సర్ చునిలాయి గారు బొంబాయికి వచ్చారు.

రామకృష్ణ వార్షికోత్సవం

శ్రీరామకృష్ణులవారి 108 వ వార్షికోత్సవం మార్చి 28 వ తేదిని పెరంబూరు లోహైస్కూలు భవనమున జరుగును. స్వామి చిన్నాత్మానందగారు అధ్యక్షత వహింతురు.

హిందూతియలాజికలు హైస్కూలు

పై స్కూలు వార్షికోత్సవము బహుమతుల ప్రదానము రేపు 27 వ తేదీ సాయం 5-30 గం.కు స్కూలుభవనమున గౌ॥ న్యా॥ కే. యస్. కృష్ణస్వామి అయ్యంగారుఅధ్యక్షతను జరుగును.

మద్రాసు జిల్లర వలసరుకు అంగడి వ్యాపారుల సంఘము

ఈ నెల 30 తేదీ మంగళవారం సాయంత్రం 7 గంటలకు కొత్తవాల్‌చావడి శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం యెదురుగా పై సంఘము స్థాపించుటకు వర్తకుల మీటింగు జరుపబడును.

శ్రీ సచ్చిదానంద సంఘం

పై సంఘము యూజమాన్యమున రేపు 27 తేదీ సాయంత్రం 4 గంటలకు గోఖలేహాలులో శ్రీ రామకృష్ణ దినోత్సవంజరుపబడును. శ్రీయుతులు యస్. కే. యజ్ఞనారాయణయ్యరు, యం. వరదరాజన్, టి. చెంగల్వరాయన్, పి. యన్. శ్రీనివాసాచారిగార్లు ఉపన్యసింతురు. శ్రీమతి రాజంపుష్పవనంగారి సంగీతకచ్చేరి జరుగును. శ్రీ వి. వి. శ్రీనివాసఅయ్యంగారు అధ్యక్షత వహింతురు.

ఎ. ఆర్. పి. ఉద్యోగులు

మదరాసులో ఎ. ఆర్. పి. సర్వీసునందున్నవారు పోలీసుకమిషనరు ఉత్తర్వులేనిది మదరాసునగరం విడచిపోరాదని ఉత్తరువు చేయబడిరి. మదరాసు ఫైర్ సర్వీసు ఎ. ఆర్. పి సర్వీసులో చేర్చబడెను.

సామర్లకోట పంచాయతీబోర్డు రద్దు

తూర్పు గోదావరి జిల్లాలో సామర్లకోట పంచాయతీబోర్డు ఒక సంవత్సరం వరకు రద్దుచేయబడింది.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, మార్చి 26:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్టాగిడ్డంగులు)

కొత్తరకం మెషిన్ పప్పు	ఆఫీసురకం	
,, ,, ,,	78-0-0	80-0-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు		
గలది 1-కి వెల చెక్కురకం		స్టాకులేగ.
ఎక్సుపెల్లర్	160-0-0	163 0-0
టెంకాయనూనె 38 పౌనులు గల		
డబ్బా 1-కి		18-2-9
ఆముదము (మిల్ జిలెనది) ఎక్సుపెల్లరు		
పన్ ఇంగ్లీషు కాండి 500 పౌ		
నులు గలది 1-వ రకం		200-0-0

చక్కెర

కాన్పూరు	42-1-9	43-11-6

బంగారు వెండి ధరలు

చెన్నపురి, మార్చి 26:—

1-0 గం		
పవరను 1-కి	(బోళు ధర)	50-4-0
పవరను 1-కి	(చిల్లర ధర)	50-6-0
పెట్లా బంగారు	(తులం)	70-12-0
గోల్డు మూసా తులము 1 కి		70-0-0
సీమ వెండి తులము 100-కి (రేటు)		109-4-0
వెండి తులం	1-కి	1-2-0

విద్యార్థికి శిక్ష

ఈ దినం ఉదయం ప్రభుత్వ కచేరీలవద్ద కాంగ్రెసు ఉద్బోధ వాక్యాలు పలికినందుకు దేశరక్షణ నిబంధనల క్రింద లా కాలేజి విద్యార్థి వి. శంకరను (మధుర అరెస్టుచేయబడెను. అతనిపై కేసును రాజధాని మూడో మేజిస్ట్రేటు జయరాం నాయుడుగారు ఈ వారం విచారణచేసి ముద్దాయికి 6 నెలల కఠిన శిక్షవిధించి, బి. తిరగతి నొసగిరి.

తిరుమలై తిరుపతి దేవస్థానం కమిటీ

శ్రీ వి. రఘునాథరెడ్డిగారు తిరుమలై తిరుపతి దేవస్థానం కమిటీ సభ్యునిగా నియమింపబడిరి.

మలేరియాల్
మలేరియాల్
ఉపద్రవమైన జ్వరమునైనను నశింపచేయుటకు
నిర్మూలముగా
నిర్మూలము చేయగలదు
కొయినా
సంబంధము లేక
ఊరుదుబుడుపు
మందు
ఇది ఒకటే
ఆంధ్ర, దక్షిణాంధ్రీయులకు సోల్ ఏజెంట్లు:
లివర్పూల్ అండ్ కంపెనీ, తణుకు.

జెర్మోలీన్
విషనాశకమలాము
ఉబ్బిన వరములు,
వ్రణములు వేగిచే
చెడినకాళ్లను
సరిచేసి
జీవితమును
సంతోషదాయకముగా చేయును
Germolene
జెర్మోలీన్ పసుపుజ్జిని, కాలిపుండ్లను, ఎండకాలి కమిలిన మచ్చలను, పురుగుల కాటులను, కోతలను, పుండ్లను, ఉన్నపుపొక్కులను గాయములను అతి స్వల్పకాలములో నివారించును.

MANUFACTURERS, STOCKISTS, DEALERS, Etc.
In Chemicals, Dyes, Perfumery, & Essential oils, Manures, Sulphur, Medicines, etc., etc. should write their enquiries for sales and purchases to:—
R. S. KOTHARY & CO.,
7, Karbala Mohammad Street,
CALCUTTA.
Post Box No. 630. :: Tele: 'OVERMATCH'

ఫేమస్ ఫిలింసు,
స్టార్ కంబైన్సువారి
జాయింట్ ప్రొడక్షన్.

మార్చి 27 తేది
బ్రహ్మాండమైన విడుదల

తారాగణము:
భానుమతి - శాంతకుమారి
సూర్యకుమారి - అద్దంకి.

కృష్ణార్జున

డైరెక్షన్: హెచ్. వి. బాబు.

బెజవాడ	రామా టాకీస్	గుంటూరు	జూపిటర్ టాకీస్
తెనాలి	వెంకటేశ్వర టాకీస్	రాజమండ్రి	గజలక్ష్మి టాకీస్

కాకినాడ, విశాఖపట్నం, ఏలూరు తదితర ముఖ్యకేంద్రాలలో తెలుగు సంవత్సరాది వారంలో విడుదలకై వేచియుండుడు!

Printed and Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.